

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 28 నవంబర్ 2025


పేజీలు 15


నకిలీ విద్యా ధ్రువీకరణ పత్రాలతో అడ్డంగా పదోన్నతులు...

# డిప్యూటీ ఎంపీడీవోలుగా..

# నకిలీ ఉద్యోగులు!!

వై.షేక్షావలి. అకౌంట్ టెస్ట్ పేపర్ 2 మాత్రమే పాసు అయినట్లుగా ఉన్న రాజపత్రం..



మీడియాకు సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్న జడ్పీ ఉన్నతాధికారులు

నకిలీగాళ్లతో రూ.లక్షల్లో ముడుపులు అందుకున్న వైనం

కలెక్టర్ చొరవపై సర్వత్రా ఆసక్తి

అనంతపురం న్యూ టౌన్ మేజర్ న్యూస్

పాలకుల ఆశీర్వచనం ఉంటే ఇంటి దొంగ కూడా ఊరికి పెద్ద అయ్యాడట. అప్పట్లో మన పెద్దలు చెప్పేవారు దొంగ దొంగలు కలిసి ఉర్లు పంచుకున్నారట అన్నట్లుగా అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో వ్యవహారం తయారైందట. చదివేకి రాదు రాసేకి అంతకన్నా రాదు. అడ్డదిడ్డంగా నకిలీ విద్యా ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకొని అడ్డంగా ఎదిగిపోయారట ఓ ప్రభుత్వ దొంగ. అది కూడా కిందిస్థాయి నుండి ఏకంగా కొందరు సన్నిహిత ఉద్యోగుల మాటున డిప్యూటీ ఎంపీడీవోలుగా ఎదగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అది కూడా ఎక్కడో కాదు అనంతపురం జిల్లాకు రెండవ సచివాలయం గా పిలవబడే మన జిల్లా పరిషత్ లోనే ఈ వ్యవహారం వెలుగులోకి రావడంపై తీవ్ర దుమారం రేగుతోంది..

ఆ వివరాల్లోకి వెళ్తే...

వై. షేక్షావలి ల్యాబ్ అటెండర్ గా జిల్లా పరిషత్ లోకి ప్రవేశించి , ల్యాబ్ అసిస్టెంట్ గా, టైపిస్టుగా ( కర్ణాటక సర్టిఫికెట్లతో ) జూనియర్ స్టెనోగా, సీనియర్ స్టెనోగా పోస్టింగ్ తెచ్చుకున్న కనీసం రాయడానికి చదవడానికి కూడా రాని కారణంగా అప్పట్లో పాలకులను, ఓ నకిలీ ఉద్యోగుల అసోసియేషన్‌ను అడ్డంపెట్టి సీనియర్ అసిస్టెంట్ గా మార్పు చేసుకున్నాడు. ప్రస్తుతం ఇది చాలదని డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొందడంపై జిల్లా పరిషత్ అంతటా పెద్ద చర్చ నడుస్తున్నది., ఇతని విద్యార్హత సర్టిఫికెట్లు నకిలీ గా ఉన్న, కనీసం అకౌంట్ టెస్టు 1,2పాస్ కావలసి ఉండగా కేవలం రెండు మాత్రం పాసై ఎస్ ఆర్‌లో తప్పుగా నమోదు చేయించుకోవడం, ఇతని టెన్త్ క్లాస్ మార్క్స్ కార్డులోను, టీసీ లోను వేరువేరుగా జన్మించిన తేదీలు ఉండడం,

### జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఏమంటున్నారంటే...

తనకు సంబంధం లేదని డిప్యూటీ ఎంపీడీవోల పదోన్నతుల వ్యవహారం జిల్లా పంచాయతీ అధికారి చేతిలో ఉంటుందని తప్పుగా ఇష్టం వచ్చినట్లుగా మీడియాకు సమాధానం చెప్పడంపై మరింత అను మానాలు కలుగుతున్నాయి. అదేవిధంగా డిప్యూటీ సీఈవోను ఈ విషయంపై వివరణ కోరగా తనకు సంబంధం లేదని సీఈఓ దే బాధ్యతని చెప్పడం గమనార్హం.

మిగతా 4లో



# రైతుల ఆదాయం పెంచడమే ధ్యేయం..

**వ్యవసాయంలో నెలకొన్న అంతరాలను గుర్తించాలి.. రైతు ఆదాయం పెంచేందుకు, వచ్చే 6 ఏళ్లకు సంబంధించిన ప్రణాళిక తయారు చేయాలి..**

**భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ జాయింట్ సెక్రటరీ మరియు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ..**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : రైతుల ఆదా యం పెంచడమే ప్రభుత్వ ధ్యేయమని, భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ జాయింట్ సెక్రటరీ, ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుపై వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలతో కలిసి పిఎండిడికేవై కేంద్ర నోడల్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎండిడికేవై కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ మాట్లాడు తూ.. వ్యవసాయంలో నెలకొన్న

మిగతా 2లో

లక్షలాది రూపాయలకు ఉద్యోగాలను అమ్మేసిన వైనం...




# భలే మంచి చౌక బేరం..!

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్

ఏపీ ట్రాన్స్ కో అంగడి సరుకుగా ఉద్యోగాలు...

ట్రాన్స్ కో అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు..

ప్రభుత్వ శాఖల్లో కొలువు సంపాదించాలంటే అంత ఆషామాషీ విషయం కాదు. ఎన్నో అవరోధాలు ఎదుర్కొట్టే కానీ ప్రభుత్వ ఉద్యోగం లభించదు. అయితే విద్యుత్ శాఖలో.. హాత్ మే పైసా.. లేలో తేరా జాబ్ అన్న రీతిన సాగిన వ్యవహారం ఇప్పుడు సర్వత్ర చర్చనీయాంసమైంది. భలే మంచి చౌక బేరము పేరిట ఏపీ ట్రాన్స్ కో శాఖలో ఉద్యోగాలను అంగడి సరుకుగా మార్చేసిన వైనం. లక్షలాది రూపాయలకు దాదాపు 11 ఉద్యోగాలను వేలం పాట పాడినట్టుగా అమ్మేశారంటే ఆ శాఖ ఉద్యోగులు ఎంతటి ఘనులో అవగతం అవుతుంది.

అసలు విషయానికొస్తే..

అనంతపురం నగరంలోని ట్రాన్స్ కో కార్యాలయానికి సంబంధించి ఇటీవల భర్తీ చేసిన పోస్టులు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఏకంగా 10 లక్షల రూపాయలకు 8 పోస్టులు, ఎనిమిది లక్షల రూపాయలకు 3 పోస్టులు బహిరంగ వేలం పెట్టి పోస్టులను అమ్ముకున్న ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. పదవ తరగతి అర్హత నుంచి డిప్లొమా వరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా కేవలం ట్రాన్స్కో అధికారుల కనుసన్నలలో మొత్తం ఈ పోస్టులను భర్తీ చేశారు.

మిగతా 2లో

వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు,

# పారిశుధ్యం ఉండాలి..

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయిదజిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుధ్యం పక్కా గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం ధాన్యం కొను గోలు కేంద్రాలు, ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఆర్టిజిఎస్, స్వామిత్వ, సంక్షేమ మరియు గురుకుల వసతి గృహాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమీక్ష నిర్వహించారు. పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలపై ఎంతో శ్రద్ధ చూపుతోం దని, వసతి గృహాలలో నాణ్య మైన ఆహారం, నీరు, పారిశుధ్యం బాగా ఉండేలా అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేయాలన్నారు. ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మత్తు లాంటి డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూ లించేలా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. జిల్లాలోని కళాశాలలు, పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి విద్యా సంస్థలో మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని,

మిగతా 2లో

## 29న విభిన్న ప్రతిభావంతులకు ఆటపోటీలు : ఏడి జి.అర్చన

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** డిసెంబర్ 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 29న జిల్లా కేంద్రంలోని పిటిసి మైదానంలో మూగ, అంధులు, శారీరక, మానసిక విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఏడి జి.అర్చన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిటిసి మైదానంలో ఉదయం 10 గంటల నుండి ఆటల పోటీలు నిర్వహించి.. మొదటి, రెండవ స్థానాల్లో గెలుపొందిన విభిన్న ప్రతిభావంతులకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆమె తెలిపారు. క్రీడా పోటిల్లో ఆసక్తి కలిగిన అనంతపురము, సత్యసాయి జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు 29న ఉదయం 9 గంటలకు పిటిసి మైదానంకు చేరుకోవాలని ఏడి అర్చన తెలిపారు.

## మూడు చక్రాల మోటారు వాహనాల కోసం ఆన్‌లైన్ ధరఖాస్తు గడువు పొడగింపు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాలోని అర్హులైన శారీరక దివ్యాంగులకు మూడుచక్రాల మోటారు వాహనాల మంజూరు కోసం ఆన్‌లైన్ ధరఖాస్తు గడువును ఈనెల 30 వరకు పొడిగించినట్లు విభిన్న ప్రతిభవంతుల దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి జి.అర్చన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లాలోని దివ్యాంగులు గుర్తించి..అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ. ఏపీడిఏఎస్సీఏసి.ఇన్.జివోవి.ఇన్‌లో ధరఖాస్తులు సమర్పించాలని ఏడి తెలిపారు.

## థాంక్స్ గివింగ్ డే సందర్భంగా రోగులకు పండ్లు బిస్కెట్స్ పంపిణీ



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణం లో గురువారం థాంక్స్ గివింగ్ డే రోజును పురస్కరించుకొని నారాయణ స్కూల్ సంస్థ బ్రాంచ్ వారు ఈ రోజును ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు తెచ్చిన బ్రెడ్లు ఫ్రూట్స్,బిస్కెట్లు,ఆపిల్స్ ఫలహారాలును ఆర్డిటి హాస్పిటల్ లో రోగులకు, బాలింతలకు, పిల్లలకు పంచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి కొల్లాపూరప్ప, జనసేన పట్టణ నాయకులు రూహుల్లా నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ ఇదాయతుల్లా, ఏవో మంజునాథ్, నారాయణ స్కూల్ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్యం ఉండాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇందుకు పోలీసు, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజాసా నుకుల అవగాహనను పెంచేందుకు కూడా ఆయా శాఖల అధికారులు నిర్దేశిత లక్ష్యం మేరకు పనిచేయాలని సూచించారు. అనంతరం డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఆర్టిజిఎస్, స్వామిత్వ కార్యక్రమాలు అమలుపై కూడా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు.

## గుంతకల్లు రైల్వే విద్యుత్ లోకో షెడ్ ఎడిఇ గా వరప్రసాద్..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** గతకొంత కాలంగా ఖాళీగా ఉన్న స్థానిక రైల్వే విద్యుత్ లోకో షెడ్ ఎడిఇ పోస్టును భర్తీ చేస్తూ సంబంధిత అధికారులు ఆదేశాలు జారీచేశారు.దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు విద్యుత్ లోకో షెడ్ కు ఇటీవలే సీనియర్ డి ఇ ఇ గా సి.వీరయ్యను నియమించగా, తాజాగా రైల్వే నిర్మాణాల విభాగంలో ఎడిఇ గా యం.యం.వరప్రసాద్ ను గుంతకల్లు విద్యుత్ లోకో షెడ్ కు ఎడిఇగా నియమించారు.

## అనంతలో రైల్వే అనుమతి పొందిన ప్రైవేటు ఆసుపత్రులు..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని అనంతపురం జిల్లాలో నివశిస్తున్న రైల్వే కుటుంబాలు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు అనుమతిస్తు రైల్వే శాఖ ఉత్తర్వులు జారీచేసింది. అనంతపురంలోని సవేరా ఇన్స్ టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో 2026 నవంబర్ 14 వరకు, మార్క్ హార్ట్ ఇన్స్ టిట్యూట్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో 2026 అక్టోబర్ 18 వరకు, శ్రీ స్వరా మల్టి స్పెషాలిటీ ఆసుపత్రిలో 2027 నవంబర్ 06 వరకు చికిత్సలు పొందేందుకు రైల్వేశాఖ నిర్ణయించింది.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### "శుభోదయం" లో మెట్టు విశ్వనాథ్ రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన వాగ్దానాలు అధికారం చేపట్టిన తరువాత కూటమి ప్రభుత్వం హామీలను అరకొరగా అమలు చేసి ప్రజలను వంచించిన తీరును, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులకు సూచించారు. పట్టణంలోని 1వ వార్డు మరియు శాంతినగర్ లో గురువారం ఆయన " శుభోదయం రాయదుర్గం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూరగాయల మార్కెట్ కు వచ్చిన రైతులతో ప్రభుత్వం చేస్తున్న సహాయం గురించి అడుగగా, విత్తనాలు, ఎరువుల కోసం పడిగాపులు కాసినా చిన్న, సన్నకారు రైతులకు అందలేదని, అధికార పార్టీకి చెందిన వారికి లారీలతో వారు కోరిన చోటుకు తరలించారని రైతులు ఆవేదన చెందారు. అలాగే ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నట్లు వాపోయారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మహిళలు, రైతులు, మార్కెట్ కు వచ్చిన ప్రజలను ఆయన అడిగి తెలుసుకోగా అందరూ ప్రభుత్వ తీరుపై పెదవి విరిచారు. ఈ సందర్భంగా ఆయన ఓ హొటల్ వద్ద కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 'తేనీరు' సేవిస్తూ పిచ్చాపాటిగా మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలల్లోనే ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుందని ఆరోపించారు. కావున పార్టీ శ్రేణులు ఇంటింటా తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసి, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళు శివ, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు చుంచుల నాగప్ప, కో ఆప్షన్ సభ్యులు నజీర్, వార్డు ఇంచార్జులు దివాకర్. ఆరవా శివప్ప, అల్తాఫ్, కార్పెంటర్ బషీర్, ప్రచార కార్యకర్త తిప్పేస్వామి, చంద్రశేఖర్ రెడ్డి, మల్లికార్జున, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు ప్రశాంత్, ప్రవీణ్, యూత్ వింగ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆదాయం పెంచడమే ధ్యేయం..

▸▸ మొదటి పేజీ తరువాయి

అంతరాలను, లోటుపాట్లను గుర్తించాలని, రైతుల ఆదాయం పెంచేందుకు, వచ్చే 6 ఏళ్లకు సంబంధించిన తగిన ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం పరిధిలో 11 శాఖలకు సంబంధించి 36 పథకాలు అమలు అవుతుండగా, వ్యవసాయ, ఉద్యాన మరియు అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయా పథకాల అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్.పి.ఓలు (ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్) ఏర్పాటుపై దృష్టి పెట్టాలని, వారితో నిత్యం సమావేశాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం శిక్షణలు కూడా నిర్వహించాలన్నారు. ఉద్యాన శాఖ పరిధిలో మామిడి, అరటి, తదితర పంటలకు సంబంధించి 30 శాతం స్థానికంగా అమ్మకాలు, 70 శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతుండగా, ఉద్యాన పంటల్లో నూతన రకాలను పరిచయం చేయాలన్నారు. ఉద్యాన పంటల సాగుపై, ఉత్పత్తి పెంచడంపై రైతులకు శిక్షణలు ఇవ్వాలన్నారు. నిదానంగా రైతులు ప్రకృతి వ్యవసాయం సాగువైపు దృష్టి సారించేలా చూడాలన్నారు. పట్టు పరిశ్రమ, పశువర్ధక శాఖ, మత్స్య శాఖ పరిధిలో కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలును చేసేందుకోసం ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు సంబంధించి వ్యవసాయ, అనుబంధ శాఖలపై వివరాలను సమగ్రంగా తెలియజేశారు. జిల్లాస్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రైమరీ సెక్టార్ శాఖలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను చేరుకోవడం జరుగుతోందన్నారు. పీఎం కిసాన్ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్, నేషనల్ మిషన్ నేచురల్ ఫామింగ్, పీఎంకృషి వికాస్ యోజన, తదితర పథకాల గురించి, జిల్లా ప్రొఫైల్ గురించి సమగ్రంగా వివరించారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా ఛత్తీస్‌గఢ్-యలహంక మధ్య ప్రత్యేక రైళ్లు..



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా ఛత్తీస్గఢ్- యలహంకల మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ఛత్తీస్గఢ్ లోని బిలాస్ పూర్ నుండి యలహంక వెళ్ళే నంబర్ 08261 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 02 నుంచి 30 వరకు ప్రతి మంగళవారం ఉదయం 11:00 గంటలకు బిలాస్ పూర్ నుండి బయలుదేరి బుధవారం సాయంత్రం 06:30 గంటలకు యలహంక చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో యలహంక నుండి బిలాస్ పూర్ వెళ్ళే నంబర్ 08262 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు డిసెంబర్ 03 నుంచి 31 వరకు ప్రతి బుధవారం రాత్రి 09:00 గంటలకు యలహంక నుండి బయలుదేరి శుక్రవారం తెల్లవారుజామున 04:30 గంటలకు బిలాస్ పూర్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు తెలుగు రాష్ట్రాల్లోని సిర్పూర్ కాగజ్ నగర్, మంచిర్యాల, కాజీపేట, చర్లపల్లి, సికింద్రాబాద్, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, యాద్గీర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, గుంతకల్లు, గుత్తి, అనంతపురం, ధర్మవరం స్టేషన్లతోపాటు ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## రెండు బస్సులు ఢీ.. ప్రయాణికులకు తీవ్ర గాయాలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి రాయదుర్గం మండలం కదరంపల్లి టోల్గేట్ సమీపంలో గురువారం ఉదయం తెల్లవారుజామున ఎస్ఆర్జే బస్సు మరియు ఆర్టీసీ బస్సు వెళుతున్న సమయంలో ఓవర్టేక్ చేసే సమయంలో వెనుక వైపు నుంచి వస్తున్న ఎస్ఆర్జే బస్సు ఆర్టీసీ బస్సుకి ఢీకొనడంతో బస్సు వెనుక భాగం మరియు ఎస్ఆర్జె బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు గా మారాయి ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి వీరిని చికిత్స కోసం రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

## ఓబుళాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులాపురం సమీపంలో వెలసిన మహాలక్ష్మి ఆశ్రమం నందు గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు హొమాలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం భక్తులకు అన్న సందర్భంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## భలే మంచి చౌక బేరం..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

వీటిలో భాగంగా బహిరంగ వేలం పాట పెట్టి పోస్టులను అమ్ముకున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిలో భాగంగా ఎలాంటి రోస్టర్ పాయింట్లను కానీ పద్ధతి ప్రకారం లేకుండా కేవలం రూ.10 లక్షలు కొట్టు పోస్టు పట్టు అన్న తీరుగా ట్రాన్స్‌కో లో ఉద్యోగుల భర్తీ వ్యవహారం అత్యంత చాకచక్యంగా నిర్వహించారని విమర్శలు వినిపిస్తున్నాయి. ట్రాన్స్ కో పరిధిలో 220కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ అత్యంత చాకచక్యంగా సాగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలక్ట్రిషన్ సంబంధించి నాలుగు పోస్టులను భర్తీ చేశారని వారిలో పదవ తరగతి విద్యార్హతలు కలిగిన వారికి ఉద్యోగాలను కట్టబెట్టారని విమర్శిస్తున్నారు. ట్రాన్స్ కోస్టేషన్ పరిధిలో ఈ మొత్తం వ్యవహారం అత్యంత పకడ్బందీగా జరిగిందని దీనికి సంబంధించి వారు రూ.10 లక్షలతో బేరం కుదుర్చుకొని ఏకంగా నిరుద్యోగులకు వాటిని అనర్హులకు కట్టబెట్టారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## చేతికి అందుతున్న కరెంటు తీగలు



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం బల్లన్న గుడ్డం సమీపంలోని పంట పొలాల్లో కరెంట్ తీగ చేతికందే క్రింద వేలాడుతుండడంతో ఈ క్షణంలో ఏం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. క్రింద వేలాడుతున్న కరెంటు తీగను పైకి లాగమని అనేకసార్లు ట్రాన్స్కో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని చేతికి అందే కరెంటు తీగను వెంటనే పైకి లాగాలని రైతులు కోరుతున్నారు.

## పాడి రైతులు పశువుల షెడ్లను
# సద్వినియోగం చేసుకోవాలి

**సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటూ పౌర సేవలు అందజేయాలి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను మెరుగుపరిచి రైతులకు తోడ్పాటు అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే, పశు పోషణకు మరింత తోడ్పాటు అందించేందుకు గోకులం షెడ్ల నిర్మాణానికి మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, ఉపాధి ఏపీవో సుజాత తెలిపారు. మండలంలోని ఇంద్రావతి, రాకెట్ల గ్రామాల్లో మంజూరైన గోకులం షెడ్లు, ఇంకుడు గుంత పనులను ఎంపీడీవో రవిప్రసాద్ గురువారం భూమి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పశుపోషకులు 6 పశువులను పోషించేందుకు షెడ్డు నిర్మాణానికి మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 శాతం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు కేవలం 10 శాతం నిధులు భరించాల్సి ఉందన్నారు. రెండో విడతలో భాగంగా గోకులం షెడ్లు మంజూరైనట్లు, ఒక్కో గోకులం షెడ్డు కు రూ 2 లక్షలు ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.



గొర్రెల కాపరులకు షెడ్లు మంజూరు చేస్తామని గుర్తు చేశారు. రాకెట్ల, ఇంద్రావతి గ్రామాల్లో లబ్ధిదారులు షెడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో మిగిలిపోయిన వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటి ముందు పోగు చేసుకునే విధంగా అనాలిస్టిక్ కంపోస్ట్ గుంతలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వాటి ఏర్పాటుకు రూ.817లు ప్రభుత్వ సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆమిద్యాల గ్రామ సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, అందుబాటులో ఉంటూ ప్రజలకు పౌర సేవలు విధిగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రావతి మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, నెట్టెం రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శులు శ్రీరాములు, వెంకటేశులు, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ ఎం రవి కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్స్ ప్రిలిమినరీ,మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు

**-అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష డిసెంబర్ 7కు మార్పు**

**-జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డి.డి కుష్బు కొఠారి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమనరీ,మెయిన్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ద్వారా విజయవాడలోని బిసి స్టడీ సర్కిల్లో నిర్వహించనున్న ఉచిత శిక్షణ గడువును డిసెంబర్ 3 వరకు పొడిగించినట్లు జిల్లా బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బు కొఠారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిసెంబరు 3వ తేదీ లోపు బి.సి. స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందచేయాలని, 7న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మెరిట్ ఆధారంగా విజయవాడ గొల్లపూడిలోని బిసి భవన్లో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనము, స్టడీ మెటిరియల్స్ అందచేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల సీట్ల ఎంపికలో బీసీలకు 66శాతం, ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 14శాతం రిజర్వేషన్ల ప్రతిపాదికన ఎంపిక చేస్తారని తెలిపారు.సివిల్స్ ప్రిలిమనరీ,మెయిన్స్ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము (తల్లిదండ్రుల వార్షిక అదాయము రూ.1,00,000లోపు మాత్రమే), లేదా తెలుపు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్కు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి నగరంలోని పెన్నార్ భవన్ సమీపంలోని బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందచేయాలని సంచాలకులు తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయంలో లేదా.. ఫోన్ నెంబర్లు 9550250770, 9704204905కు సంప్రదించాలని సంచాలకులు తెలిపారు.

## ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా ఆనంద్ రాజు ప్రమాణస్వీకారం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర కులం కార్పొరేషన్ డైరెక్టర్ గా కనేకల్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు బీసీ సంక్షేమ భవనం విజయవాడ గొల్లపూడిలో ఆంధ్రప్రదేశ్ బీసీ శాఖ మంత్రి సవితమ్మ ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సగర ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. సందర్భముగా కనేకల్లు కి చెందిన నాయకులు పలువురు పుష్పగుచ్చం సమర్పించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఆనందరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ప్రభుత్వ విప్పు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు చొరవతోనే నా మీద నమ్మకంతో డైరెక్టర్ గా నియమించినందుకు ధన్యవాదములు తెలియజేశారు. ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా నా వంతు సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ కల్యకుర్తి లాలెప్ప, రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాషా, క్రాసింగ్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలో జాగ్రత్తలు పాటించండి

**మండల వైద్యాధికారిణి నిఖిత**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** చలికాలం ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారిణి నికిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చల్లని వాతావరణం కారణంగా చలిలో వైరస్ లు ఎక్కువ కాలం గాల్లో ఉంటాయని అందువలన వైరస్లు వేగంగా వ్యాప్తి చెందడం వలన ఫ్లూ న్యూమోనియా వంటి ప్రాణాంతక సీజనల్ వ్యాధులు అధికమవుతాయని ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు గర్భిణీలు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మరియు దోమ కాటు వలన వచ్చే వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చిన్నపిల్లల్లో చల్లని గాలి శ్వాస నాళాలను బలహీన పరుస్తుందని జలుబు ఫ్లూ వెంటనే నిమోనియగా మారిపోవచ్చునని చలి కారణంగా వృద్ధులలో రక్తనాళాలు కుంచించుకొని పోవడం వలన గుండెకు పని భారం అధికమవుతుందని దానివలన గుండె జబ్బుల ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆర్థరైటిస్ సమస్యలు కూడా పెరుగుతాయని అందువలన చలికాలంలో బయటకు వెళ్లేటప్పుడు స్వెటర్ టోపీ గ్లౌజ్ సాక్స్ వంటివి తప్పనిసరిగా వాడాలని దగ్గు తుమ్ము వచ్చినప్పుడు ముక్కు నోరు కప్పుకోవాలని చేతులు సబ్బుతో తరచూ కడుకోవాలని రద్దీ ప్రదేశాల్లో మాస్క్ వాడితే ఫ్లూ వ్యాపించకుండా ఉంటుందని అల్లం టీ పప్పు సూప్ పాలు గుడ్లు, ఆకుకూరలు బీట్రూట్ క్యారెట్ వంటి బలమైన ఆహారం ఉపయోగకరమని నారింజ దానిమ్మ ఉసిరి వంటి విటమిన్ సి తదితర పండ్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని అంతేకాకుండా వేడి నీటిని తరచూ త్రాగాలని సూచించారు.

## పురుగు మందు తాగిన వివాహిత

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం నేత్రపల్లిలో కుటుంబ కలహాలతో వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. డి. కొండాపురం గ్రామానికి చెందిన శైలజకు నేత్రపల్లికి చెందిన శ్రీనివాసులుతో 3 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి బాలుడు ఉన్నారు. పురుగుల మందు తాగడంతో హుటాహుటిన రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం తీసుకెళ్లారు.

## సీడ్ జొన్న కంకిని ధ్వంసం చేసిన దుండగులు



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం కల్లుదేవనహళ్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు ఎర్రిస్వామి, గిరిజమ్మ అనే రైతులకు సంబంధించిన జొన్న కంకిని కోత కోసి ధ్వంసం చేసిన దుండగులు. రైతులు నాలుగు ఎకరాల్లో సీడ్ జొన్న సాగు చేశారు. ఇంకో నెల రోజుల్లో పంట చేతికి అందే దిశలో ఉంది. అయితే గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళలో తమ పొలంలో గిద్దల పట్టే దిశలో ఉన్న జొన్న కంకిని కూత కోసి తీవ్రంగా నష్ట పరిచారన్నారు. జొన్న పైరు కంకి పోయి గింజలు పట్టే దిశలో ఉన్నప్పుడు గిట్టని వారు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు బాధితలు పేర్కొన్నారు. ఎకరా జొన్న కంకిని కోసి కంకేనా అక్కడే పారేసి వెళ్లడం వల్ల లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు వారు పేర్కొన్నారు. ఎకరానికి 25వేల వరకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టామని చెప్పారు. పోలీసులు జోక్యం చేసుకొని వెంటనే నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. ఈ మేరకు బొమ్మనహల్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు.

## పట్టాల పంపిణీ కోసం సిద్ధమవుతున్న స్థలం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం గోవిందవాడ గ్రామంలో చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఇంటి స్థలాల పంపిణీ కోసం స్థలాన్ని జెసిబి లతో శుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు, ఎన్టీఆర్ భరోసా ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో పెండింగ్లో ఉన్న స్థలాన్ని శుభ్రం చేసి పట్టాలి ఇవ్వడానికి రెవెన్యూ అధికారులు సిద్ధం చేస్తున్నారు. గోవిందవాడ గ్రామంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలు వందలాది మంది ఉండడంతో ఎలాగైనా ఇంటి పట్టాలు మంజూరు చేసి, ఇల్లు నిర్మాణానికి చేపట్టాలని ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ స్థలములో పట్టాలిస్తే చాలామందికి ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

## పాఠశాల ముందు అపరిశుభ్రతతో దుర్వాసన



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ ముందే చెత్తాచెదరం, మురికి నీరు దుర్వాసన కంప కొడుతున్న పట్టించుకోని నాధుడే కరవయ్యారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర ఇక్కడ పాటించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాల ముందు ఉన్న చెత్తాచెదరం తొలగించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## ఘనంగా ప్రారంభమైన దత్త నవరాత్రి ఉత్సవాలు.



**పామిడి మేజర్ న్యూస్ :** పట్టణంలోని దత్త మహాయోగ పీఠంలో గురువారం దత్త నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.స్వస్తి పుణ్యహవచనం, ఋత్విగివరణం మంటపరాధన,గణపతి, నవగ్రహ పూజలు, కళషస్థాపన, దత్త పాదుకలకు రుద్రాభిషేకం,ప్రాసన రక్షబంధన,పంగవ్య మేళన పితాధిపతి సురేంద్ర మహారాజ్ నిర్వహించారు.దత్త అష్టోత్తర శతనామవాళి, పుష్ప అర్చన చేశారు. అనంతరం గణపతి, దత్తమాల మూల మంత్ర హోమాలు పితాధిపతి నిర్వహించారు. మహా మంగళ హారతి గావించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## రాయలసీమ జోనల్ ఇంచార్జ్ గా తిమ్మారెడ్డి



**గుత్తి, మేజర్ న్యూస్ :** బిజెపి కిషాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ గా తిమ్మారెడ్డి ఎంపికైనట్లు గురువారం ప్రకటనలో తెలిపారు. కిషాన్ మోర్చా రాష్ట్ర అద్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి జిల్లా అద్యక్షుడు కొనగొండ్ల రాజేష్ అద్వర్యంలో నిర్వహించిన కమిటీ లో గుత్తి కి చెందిన బిజెపి సీనియర్ నాయకులు తిమ్మారెడ్డిని రాయలసీమ జోనల్ ఇంచార్జ్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు జోనల్ ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అద్యక్షుడు జిల్లా అద్యక్షులు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే అమిలినేని పర్యటన



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు కుందుర్పి మండలంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. మండల పరిధిలోని మలయనూరులో మధ్యాహ్నం రెండుగంటలకు వాటర్ ప్లాంట్ ప్రారంభం. మూడు గంటలకు కుందుర్పి – జంబుగుంపల నూతనంగా ఏర్పాటు చేసిన జంబుగుంపల తారురోడ్డును ప్రజలకు అంకితం చేయనున్నారు. అనంతరం జంబుగుంపల గ్రామంలో రైతన్నమీకోసం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రైతుల ఇళ్లవద్దకు వెళ్లి, వ్యవసాయశాఖ ద్వారా అందించే రాయితీలను అన్నదాతలకు వివరిస్తారు. అనంతరం గ్రామంలో రచ్చ బండ కార్యక్రమం ద్వారా రైతులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుంటున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ధనుంజయ తెలిపారు.




## జిల్లా కలెక్టర్ =తో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం వరి సేకరణ, సానుకూల ప్రజా దృక్పథం,ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఆర్.టి.జి.ఎస్, సంక్షేమ శాఖ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు,తదితర అంశాలపై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు అమ్మిన బేకరీపై చర్యలు

### ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటాం - తూనికల అధికారి శంకర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో అయ్యంగార్ బేకరీ నందు కూల్ డ్రింక్స్ దాని మీద ఎమ్మార్పీ ధర రూ.40లు ఉండగా రూ.45లు అమ్మడం జరిగిందని, అలాగే బేకరీలో పెద్ద బ్రెడ్ 500 గ్రాములు ఉండవలసింది ఉండగా 420 గ్రాములు మాత్రమే ఉందని అనగా ఒక్కొక్క బ్రెడ్ 80 గ్రాములు తక్కువ తూకం ఉండడం, అలాగే 300 గ్రాములు ఉండవలసిన బ్రెడ్ 282 గ్రాములు మాత్రమే ఉంది, 18 గ్రాములు తక్కువ ఉండడం ప్రతి బ్రెడ్ తక్కువ తూకంతో వినియోగదారులను మోసం చేయడం జరుగుతుంది. లీగల్ మెట్రాలజీ చట్ట ప్రకారం తక్కువ తూకం ఉంచడం, అధిక ధరలకు అమ్మడం నేరం కావున ఇటువంటి వారిపై కఠిన చర్య తీసుకోబడునని అధికారి శంకర్ తెలిపారు. అధిక ధరలు అమ్మినందుకు 5000 రూపాయలు అపరాదు రూసం ఆన్లైన్ ద్వారా కట్టించడం జరిగిందన్నారు. ఇంకొక్కసారి తక్కువ తూకము, అధిక ధరలకు అమ్మిన చర్యలతో పాటు బేకరీ జప్తి చేయడం జరుగుతుందన్నారు. అలాగే వ్యాపారస్తులు రైతుల వద్దనుండి మొక్కజొన్న, కందులు, వరి ధాన్యం మోసగించి తూకాల్లో ఎక్కువ తీసుకోవడం జరిగితే తూనికులు కొలతలు అధికారి(శంకర్) 9398136961 నెంబర్ కు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో షంషేర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాల వేలం - ఎక్సైజ్ సీఐ ఆర్ రవీంద్ర

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు ఎక్సైజ్ కేసులలో పట్టుబడి ప్రభుత్వం జప్తు చేసిన వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ రవిచంద్ర తెలిపారు. గురువారం వాహనాల వేలానికి సంబంధించి వివరాలను ఎక్సైజ్ సీఐ విలేకరులకు తెలిపారు. పలు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలతో పాటు ఒక టాటా సుమో వాహనాన్ని వేలం వేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 29వ తేదీన ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఉదయం 11గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాల్గొనేవారు ఆధార్, పాన్ కార్డ్ తో హాజరై, రూ.3వేలు ధరావతు చెల్లించాలన్నారు.

## కుక్క అడ్డు రావడంతో అదుపు తప్పిన ద్విచక్ర వాహనం

### గాయాల పాలైన సిసి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక వెలుగు ఆఫీస్ లో పనిచేస్తున్న సిసి మంజునాథ విధుల నిమిత్తం గుండ్లపల్లి గ్రామా సమీపంలో బైపాస్ రోడ్డులో పోతుండగా కుక్క అడ్డం రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రింద పడ్డాడు. మంజునాథ కు గాయాలు అవడంతో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## దొంగతనాలకు నిలయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి




**ఏకంగా 20,000 ఎత్తుకెళ్లిన దుండగుడు**

**కెమెరాలు అందుబాటులో లేవని చేతుల దులుపుకున్న అధికారులు**

**ఆసుపత్రిలో తీవ్ర కలకలం**

**భయాందోళనలో రోగులు**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం**


**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దొంగతనాలకు నిలయంగా మారింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అదే విధంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి అధికారుల నిర్లక్ష్యానికి ఈ అంశం నిదర్శనంగా మారింది. వారి నిర్లక్ష్యం కారణంగా ఏదైనా సంఘటన జరిగితే దానికి ఎవరిని బాధ్యులు చేస్తారంటూ తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. పొట్ట చేత పట్టుకొని అనారోగ్య కారణాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగుల పాలిట అధికార యంత్రాంగానికి నిర్లక్ష్యపు జబ్బు కారణంగా రోగులు అనేక అవస్థలు పడుతున్న వారు ఏమాత్రం పట్టించుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఆసుపత్రి ప్రాంగణంలోని సర్జికల్ విభాగంలో నిద్రిస్తున్న వారి నుంచి ఏకంగా 20 వేల నగదును ఎత్తుకెళ్లిన ఘటన ఆసుపత్రిలో తీవ్ర కలకలం రేపింది. ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో వందల సంఖ్యలో సెక్యూరిటీ సిబ్బంది ప్రత్యేకమైన పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉన్న అదే విధంగా నిర్లక్ష్యంగా నిర్లజ్జగా వ్యవహరిస్తున్న అధికారులు తప్పు చేయలేదంటూ ఆసుపత్రి ప్రాంగణమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని అధికారులను ప్రజా ప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తున్న అధికారుల నిర్లక్ష్యానికి ఈ అంశమే ప్రధానంగా వారి దౌర్భాగ్యమైన విధానానికి నిదర్శనంగా మారింది. తరచూ దొంగతనాలు జరుగుతున్న ఘటనలు జరుగుతున్న అధికారులలో మాత్రం ఏ మాత్రం మార్పు రావడం లేదు.

**పర్యవేక్షణ గాలికి వదిలేశారు..**


ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్ ఎం ఓ కార్యాలయం నుంచి టీవీ మాయమైతే ఇప్పటివరకు దాని జాడే కనిపించలేదు. వాటికి సంబంధించి కనీసం ఫిర్యాదు కూడా చేయకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం సెక్యూరిటీ కాంట్రాక్టర్కు ప్రతినెల 25 లక్షలు కట్టబెట్టి వారి నుంచి వచ్చే మాములుగా మత్తులో వీరు తూగుతున్నారంటూ విమర్శిస్తున్నారు. పర్యవేక్షణ గాలికి వదిలేసి కేవలం మామూళ్ల మత్తుకు బానిస అవుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రజల ప్రాణాలకే కాదు వారు తెచ్చుకున్న డబ్బులకు కూడా ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందంటూ విమర్శిస్తున్నారు.

**చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలకు నిలయం:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో సెక్యూరిటీ కాంట్రాక్టర్కు ప్రతినెల 25 లక్షల డబ్బులను అందిస్తున్నారు. కానీ ఆసుపత్రిలో సెక్యూరిటీ పూర్తిగా విఫలం చెందిందని కనీస పర్యవేక్షణను చేయలేని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. చీకటి పడితే చాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో కొందరు అనుమానాస్పద స్థితిలో మృతి చెందుతున్నారు. వారిని ఇక్కడ అనైతికంగా నివసిస్తున్న వారే డబ్బుల కోసం హతమారుస్తున్నారు అంటూ ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కొందరు దౌర్భాగ్యంగా విధులను నిర్వహిస్తున్న అధికారులు ఏమాత్రం వాటిని పట్టించుకోవడం లేదు. కేవలం నామవాత్రపు విధులు నిర్వహిస్తూ ఆసుపత్రి వ్యవహారాన్ని పూర్తిగా గాలికి వదిలేసారు. తమకు ఇష్టం లేని పదవి అంటగట్టారని బయట చెప్పుకుంటూ ఆసుపత్రిని భ్రష్టు పట్టిస్తున్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోలుగా.. నకిలీ ఉద్యోగులు!!




వై.షేక్షావలి. అకౌంట్ టెస్ట్ పేపర్ 2 మాత్రమే పాసు అయినట్లుగా ఉన్న రాజపత్రం..



అప్పట్లోనే ఆ ప్రభుత్వ దొంగ పై తీవ్రదూమరం ఏకంగా అప్పటి సీఈఓ ఐఏఎస్ అధికారిణి ఆ పదవ తరగతి పాఠశాల ప్రధానోపాధ్యాయుల కు పంపిన లేఖ





టెన్త్ క్లాస్ టిసిలో... మార్క్స్ కార్డులో వేరువేరుగా ఉన్న జనన ధ్రువీకరణ తేదీలు..

›› మొదటి పేజీ తరువాయి

ఇతను చదివాడంటున్నపదో తరగతి పాఠశాలలో ఇతని ధ్రువీకరణ రికార్డులు లేకపోవడంపై సర్వత్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**నేను లేనప్పుడు జరిగింది : జడ్పీ పరిపాలన అధికారి (ఏ వో)**

నకిలీ ధృవీకరణ పత్రాలు సర్టిపై విషయము, డిప్యూటీ ఎంపీడీవోల పదోన్నతి విషయంలో తాను నిమిత్తమాత్రుడినని కేవలం సంతకాలు మాత్రమే చేశానని, గతంలో ఈ సీట్లో పనిచేసిన వారే బాధ్యులవుతారు కానీ తాను కాదంటూ ఆ ఏవో చెప్పడంపై ఆశ్చర్యం కలిగించేలా ఉంది...ఇలా ఈ ఒక షేక్షావలే కాకుండా అక్బర్ వలి తో పాటు మరికొందరు కర్ణాటక షార్టహ్యాండ్ సర్టిఫికెట్లు తెచ్చుకొని అడ్డదిడ్డంగా పదోన్నతులు పొందారని తెలిసింది.

## ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలు పరిష్కరించండి - సాకే హరి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. గురువారం వజ్రకరూరు మండల పరిధిలోని పందికుంట తాండాలోని ఛత్రి నాయక్, రాము నాయక్, నాగరాజు నాయక్ లు ఇళ్లలోకి దారి లేకుండా చేశారని తెలుసుకున్న సాకే హరి తండాలో దారి విషయాన్ని పరిశీలించారు. అనంతరం వజ్రకరూరు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలను తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐ సతీష్ తో మండల వ్యాప్తంగా దళిత గిరిజనుల భూ సమస్యలపై వెంటనే స్పందించి న్యాయం చేయాలని తెలిపారు. గిరిజనులు భూ యజమానులతో కొనుగోలు చేసినప్పుడు దారి ఇచ్చి ఇప్పుడు లేదనడం సమంజసం కాదన్నారు. పందికుంట తండాలోని దారి సమస్యపై తహసిల్దార్ పర్యవేక్షణ చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. గిరిజనులకు చెందిన రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కొన్ని గ్రామాలలో స్మశాన వాటికలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి గ్రామాలను గుర్తించి వెంటనే స్మశాన వాటికల కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు బెంజిమన్, వెంకటేష్, రామకృష్ణ, సద్దానప్ప, చంద్ర కిరణ్, గోవింద నాయక్, శ్రీనివాస్ నాయక్ భూ బాధితులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గంలో....

# పదవ తరగతి పరీక్షా ఫీజు మంత్రి సత్య కుమార్ చెల్లింపు

**- 1800 మంది విద్యార్థులకు రూ.2.34 లక్షలు కేటాయింపు**

**- హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**




SATYA KUMAR YADAV
Minister for Health, Family Welfare
Medical Education
Government of Andhra Pradesh

AMARAVATI

Room No. 211, 1st Floor, Building No. 3, A.P. Secretariat, Velagapudi, Amaravati - 522 238. Ph. No.: 0863-244 5739 e-mail: satyakumar.yadav@ap.gov.in

Lr.No. 593 /MINISTER (H,FW&ME)/2025, Date: 26.11.2025

Dear Sir,

Sub: Furnishing of Required Details for Deposit of SSC Public Examination Fee Support for 10th Class Students of Dharmavaram Assembly Constituency – Reg.

In our continued endeavour to strengthen educational opportunities for students studying in Government Schools within the Dharmavaram Assembly Constituency, I wish to inform you that I have decided to extend personal support by bearing the entire Public Examination Fee for all 10th Class students studying in Government Schools under my constituency. This contribution is being made from my personal salary account, with the objective of ensuring that no student is deprived of appearing for the SSC Public Examination due to financial hardship.

To enable the timely deposit of the SSC Public Examination Fee for the eligible students, I request you to kindly furnish the following details at the earliest:

1. The designated Government bank account details into which the SSC examination fee amount has to be deposited.
2. The school-wise list of 10th Class students enrolled in Government Schools of Dharmavaram Assembly Constituency, as per official records.
3. The total examination fee amounts payable, based on the final certified figures from your office.

Your early action in providing the above details will ensure smooth and timely support to the students of Government Schools in Dharmavaram Assembly Constituency.

With regards,

Yours sincerely,

(SATYA KUMAR YADAV)

Sri A. Shyam Prasad, I.A.S.,
The Collector & District Magistrate,
Satya Sai Mirpuri College of Music,
Gokulam, Main Road, Puttaparthi,

**(శ్రీసత్యసాయిజిల్లా)ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, వారి కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక ముఖ్యమైన ప్రజాహిత నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని మొత్తం 1800 మంది 10వ తరగతి విద్యార్థుల పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజును పూర్తిగా తన వ్యక్తిగత నెలజీతం నుంచే భరించనున్నట్టు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించారు. మొత్తం రూ. 2,34,000ను విద్యార్థుల పరీక్షా ఫీజుల కోసం సమర్పిస్తూ, విద్యా ప్రోత్సాహానికి ఆయన ఎంత ప్రాధాన్యం ఇస్తారో మరోసారి రుజువైంది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఐ.ఏ.ఎస్. కి అధికారిక లేఖను పంపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల వివరాలు, పరీక్షా ఫీజులను జమ చేయాల్సిన ప్రభుత్వ బ్యాంకు ఖాతా సమాచారం, అలాగే తుది ధృవీకరించిన పరీక్షా ఫీజు మొత్తాన్ని వెంటనే అందించాలని లేఖలో కోరుతూ, ఎలాంటి ఆలస్యం లేకుండా విద్యార్థులకు ఈ ఆర్థిక సహాయం చేరేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. మంత్రి ఈ నిర్ణయం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఉపశమనం కలిగించినట్లయింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణానికి అండగా నిలబడాలనే తపనతో సత్య కుమార్ యాదవ్ తీసుకున్న నిర్ణయం పట్ల తల్లిదండ్రుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



## అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి పట్టణంలో నీ చిత్రావతి నది ఒడ్డున అయ్యప్ప స్వామి ఆలయం వద్ద (దుర్గమ్మ టెంపుల్) ఆపోజిట్ అయ్యప్ప స్వామి సన్నిధానం నందు మొదటి రోజు అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు ఎన్ వి చలపతి గురుస్వామి కోవెలగుట్టపల్లి స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలదారులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దాతృత్వం చాటుకున్న శ్రీ విజ్ఞాన్ విద్యార్థులు



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని గాజులపల్లి మాతృశ్రీ వృద్ధా ఆశ్రమం నందు గురువారం శ్రీ విజ్ఞాన్ సంస్థ విద్యార్థులు వృద్ధులకు అన్నదానం, వస్త్రదానం కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ విజ్ఞాన్ విద్యా సంస్థల వారు మాట్లాడుతూ పిల్లలకు ఎదుటి వారిని పెద్దలను ఎలా గౌరవించాలో అలాగే అవసరమైతే ఆపదలో ఉన్న వాళ్లకి ఎలాంటి సహాయ సహకారాలు అందించాలనే అంశంపై పిల్లలకు నేర్పించాలని ఉద్దేశం తో గురువారం శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు శ్రీ విజ్ఞాన్ విద్యా సంస్థల (ఒడిసి) అధినేత మస్తాన్ వలి ఆయన సతీమణి సమి ఉన్నీసా వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించామన్నారు. శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ బిస్కెట్స్, బెడ్ షీట్స్, రైస్ బ్యాగ్, ఇతర వస్తువులు ఆశ్రమ నిర్వాహకురాలకి అందజేశారు. కార్యక్రమంలో కొంత మంది పిల్లలు అలాగే స్కూల్ ప్రిన్సిపాల్ వీణా, ఇంచార్జ్ చంద్రమోహన్, విపి అరుణ, శ్రీ విజ్ఞాన్ స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్ షాట్ బాల్ పోటీ లో సెయింట్ థామస్ విద్యార్థుల సత్తా



**కదిరి, మేజర్ న్యూస్:** జిల్లా స్థాయి గోల్ షాట్ బాల్ పోటీలు గురువారం కదిరి హరీష్ స్కూల్ లో బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కదిరి సెయింట్ థామస్ విద్యార్థిని ,విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ పోటీల్లో జస్వంత్, ఎస్ బి. లోకేష్, తొమ్మిదవ తరగతి, యశ్వంత్, గణేష్, జయసీష్, గౌతమ్, ఏడవ తరగతి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. విద్యార్థిని, విద్యార్థులను సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ పద్మజా షబ్బీర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు విషయం తో కూడిన విద్యను అభ్యసిస్తూ క్రీడా, సాంస్కృతిక, కళా పలు రంగా లలో విద్యార్థినీ , విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నామని తెలిపారు. రానున్న పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించే విధంగా విద్యార్థిని, విద్యార్థుల ప్రతిభ చాటి చెప్పే విధంగా శిక్షణ రంగంలో ప్రత్యేకతను చాటుకుంటున్నారని ప్రశంసించారు. అన్ని రంగాల్లో పాఠశాల సిబ్బందికి సహకరిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్, కోమల, పిఈటి జగదీష్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## మేనమామే హంతకుడు..

# నిందితుడిని అరెస్ట్ చేస్తాం

**● జిల్లా ఎస్పీ సతీస్‌కుమార్**

**● చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా మెలగాలి**



**కదిరి, మేజర్‌న్యూస్ :** తలుపుల మండలంలోని గరికపల్లి గ్రామానికి చెందిన గంగాధర్, చంద్రకళ దంపతుల కుమారుడు హర్షవర్ధన్ (4)ను మేనమామ ప్రసాద్ హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. గురువారం కదిరి రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గరికపల్లికి చెందిన గంగాధర్ కుమారుడు హర్షవర్ధన్ అదృశ్యమైనట్లు బుధవారంతలుపుల పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారన్నారు. నంబులపూలకుంట మండలంలోని మద్దికొమ్మదిన్నె సమీపాన బాలుడు హర్షవర్ధన్ మృతదేహంను పోలీసులు గుర్తించడం జరిగిందన్నారు. బాలుడు మేనమామ కదిరి మూర్తిపల్లికి చెందిన ప్రసాద్ గత నెల రోజులుగా చనువుగా ఉంటూ అంగన్వాడీ కేంద్రం వద్దకు వెళ్లేవాడన్నారు. బాలుడి తల్లిదండ్రులు లేని సమయంలో అంగన్వాడీ కేంద్రం వద్దకు వెళ్లి హర్షవర్ధన్ హత్యకు కుట్ర పన్నారన్నారు. కాగా ప్రసాద్‌కు 12 ఏళ్ల కుమారుడు ఉన్నాడని, ఆ కుమారుడికి బ్లడ్ క్యాన్సర్ ఉందని, గతంలో ప్రసాద్‌కు గంగాధర్ ఆర్థిక సాయం కూడా చేశారన్నారు. మళ్లీ నెల రోజులుగా సాయం కోసం గంగాధర్, చంద్రకళ దంపతుల వద్దకు వెళ్తున్నారని, వారు సాయం చేయకపోవడం తాను పడుతున్న ఇబ్బందులు మీరు పడాలని హర్షవర్ధన్ ఎత్తుకెళ్లి హత్య చేసినట్లు నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. నిందితుడిని అరెస్ట్ చేస్తామని ఎస్పీ వెల్లడించారు. కాగా పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలు అంగన్వాడీ కేంద్రాలు, ఇంటి వద్ద ఆడుకొంటున్న సమయంలో వారి పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అలాగే కొత్తవ్యక్తులు వచ్చిన సమయంలో వారిపై నిఘా ఉంచేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కదిరి రూరల్ సీఐ నాగేంద్ర పాల్గొన్నారు.

# అమ్మా... ఎందుకు ఇలా!!

**అనంతపురం శారదానగర్‌లో విషాదం**

**డిప్యూటీ తహసిల్దార్ భార్య అమూల్య, కుమారుడితో కలసి మృతి ,కారణాలపై మిస్టరీ!!**

చిన్న పాపాయి నవ్వుల్లో వెలుగుండేది,
ఆ ఇంటి అట్టడుగున ఆశ ఉండేది
ఒక రాత్రి నిశ్శబ్దం మరణాన్ని దాచింది,
గోడలే వణికాయి.. నీ శ్వాస ఆగింది.
బిడ్డ చేతిలో బొమ్మలు
నిశ్శబ్దమయ్యాయి,
తల్లి కన్నుల కాంతి ఎప్పటికీ
మాయైంది.
ఎవరికి ఏమొచ్చింది?
ఏ బాధ తాకింది?
ఉసూరుమన్న హృదయం ఎవరికీ
చెప్పుకోలేకపోయింది.
నీ అడుగుల ప్రతిధ్వని ఇప్పుడు ఖాళీ,
వెలుతురు ఉన్న చోటు నీడైపోయింది.
జీవితం ఎందుకింత నిష్ఠురమో అమ్మా,
మిమ్మల్ని ఆకాశం ఎందుకు
పిలిచిందో.. ఎవరికీ అర్థం కాలేదు.





**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం శారదానగర్‌లో గురువారం రాత్రి చోటుచేసుకున్న ఘటన కుటుంబాన్ని, కాలనీనంతా విషాదంలో ముంచేసింది. సత్యసాయి జిల్లా రామగిరిలో డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న రవి కుమార్ భార్య అమూల్య (30), ఆమె కుమారుడు తో సహా మృతిచెందిన స్థితిలో ఇంట్లో కనిపించడం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకున్నప్పుడు తలుపులు లోపల నుండి గడియబడి ఉండడంతో అనుమానం రావడంతో పొరుగువారి సాయంతో తలుపు పగులగొట్టి లోపలికి ప్రవేశించగా, అమూల్య,కొడుకు తో సహా,, మృతిచెందినట్టు గుర్తించినట్లు సమాచారం. చిన్నారి కూడా ప్రాణాలు కోల్పోవడం మరింత విషాదకరం. విచారణ కొనసాగుతోంది, అనుమానాస్పద అంశాలపై ఫోకస్ పోలీసులు ప్రాథమిక కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో వన్‌టౌన్ పోలీసులు కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు సేకరిస్తున్నారు. తల్లీకొడుకులు ఇలా మృతిచెందడానికి గల కారణాలపై స్పష్టత రాలేదు. కుటుంబ కలహాలా? మానసిక ఆవేదనా? లేక మరేదైనా బలమైన కారణమా? పోలీసులు అన్ని కోణాలను పరిశీలిస్తూ ఫోన్ రికార్డులు, ఫోరెన్సిక్ రిపోర్టులు, వ్యక్తిగత పరిణామాలను పరిశీలిస్తున్నారు. బంధువుల ఆవేదన ,మా అమ్మాయి ఏ బాధలో ఉందో మాతో ఎందుకు చెప్పలేదు? అమూల్య మరణం కుటుంబాన్ని చిదిమేసింది. ఇంత ఘోరం ఎందుకు జరిగింది?" అంటూ బంధువులు కన్నీరుమున్నీరు కారుస్తున్నారు. నిజం వెలుగులోకి రావాలని, విచారణ జరగాలని వారు కోరుతున్నారు.

## అండర్-17 ఎస్‌జిఎఫ్ క్రికెట్ జట్టుకు నైరా ఎరు డైట్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**ధర్మవరం రూరల్ నవంబర్ 27 మేజర్ న్యూస్:** గోట్లూరు సమీపంలోని నైరా ఎరు డైట్ స్కూల్ విద్యార్థి జె. గోవర్ధన్ నాయుడు అండర్-17 ఎస్‌జిఎఫ్ క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ శ్వేత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైరా ఎరు డైట్ స్కూల్లో విద్యార్థులకు విద్యతో పాటు పలు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. దీంతో గోవర్ధన్ నాయుడు అండర్ 17 ఎస్ జి ఎఫ్ క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం జరిగిందని త్వరలో శ్రీకాకుళం లో జరిగే పోటీలో పాల్గొంటారన్నారు. అనంతరం క్రికెట్ జట్టుకు ఎంపికైన గోవర్ధన్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేష్, కోచ్ వంశీ భార్గవ్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిల్ల కొండయ్యపల్లిలో రస్తా వివాదం పరిష్కారం

తాడిమర్రి, మేజర్ న్యూస్: తాడిమర్రి మండలంలోని చిల్ల కొండయ్యపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా సాగుతున్న రస్తా వివాదానికి గురువారం ముగింపు లభించింది. తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, ఎస్సై కృష్ణవేణి ఆధ్వర్యంలో అధికారులు గ్రామానికి వెళ్లి ఇరువర్గాల నుంచి వివరాలు సేకరించి సమస్యను పరిష్కరించారు. గ్రామస్తుల కథనం ప్రకారం, దాదాపు 40 ఏళ్లుగా చర్చి పక్కగా ఉన్న పాత దారిని ఇటీవల ఒక వర్గం వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా మట్టికట్ట వేసి మూసివేశారు. దీంతో ఆ దారిని ఉపయోగించి పక్కనే ఉన్న పొలాలకు వెళ్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రహదారి మూసివేతపై గత శనివారం అధికారులకు ఫిర్యాదు చేసేందుకు రావాలని గ్రామంలో దండోరా వేయించినప్పటికీ, ఎక్కువ మంది రైతులు హాజరుకాలేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది.దీంతో అదే రోజు సాయంత్రం పి.బి.సి కాలువపై ఉన్న దారికి కూడా మట్టిని వేసి అడ్డం పెట్టారు, రైతులు తమ పొలాలకు చేరుకునే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దీంతో బాధపడ్డ రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఎస్సై కృష్ణవేణి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ముందుగా మట్టికట్ట వేసిన వారిని పోలీసులు హెచ్చరించి, చట్టపరమైన చర్యలు



తీసుకుంటామని స్పష్టం చేశారు.తదుపరి గురువారం ఉదయం తహసీల్దార్ భాస్కర్ రెడ్డి ఇరువర్గాలను పిలిపించి సమావేశం నిర్వహించారు. మధ్యవర్తిత్వం అనంతరం, రస్తా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించి రెండు దారులనూ మునుపటిలాగే ప్రజావాడకానికి అందుబాటులో ఉంచాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పోలీసులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మహిళలు, ప్రజలకు భద్రత కల్పించడమే పోలీస్ లక్ష్యం

**- ముక్తాపురంలో ప్రజలకు అవగాహన**
**- పాల్గొన్న డి.ఎస్.పి**

కనగానపల్లి మేజర్ న్యూస్: మహిళలు,ప్రజల భద్రత ముఖ్య ప్రాధాన్యత గా బావించి గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన చేపట్టామని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ సూచించారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి రామగిరి సర్కిల్ పరిధిలోని ముక్తాపురం గ్రామంలో " వారధి ప్రోగ్రాం" అనే కార్యక్రమం చేపట్టారు.
నేరాలు పై ప్రజలకు డిఎస్పి అవగాహన కల్పించారు.మహిళ భద్రత,మాదక ద్రవ్యాలు వలన కలిగే దుష్ప్రభావలు. సైబర్ సేఫ్టీ. రోడ్డు సేఫ్టీ. శక్తీ యాప్, డిజిటల్ మోసాలు మహిళలు, బాలికలపై జరిగే నేరాలు ,డ్రంక్ అండ్ డ్రైవ్, బాల్య వివాహాలు ,ఫోక్సో కేసుల , గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై ప్రజలకు వివరించారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి ఫ్యాక్షన్




గొడవలకు వెళ్లకూడదని తమ పిల్లలను బాగా చదివించుకొని ఉన్నత విద్యావంతులు చేసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతంలో సంతరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100,112 కు సమాచారం అందించాలని, ఈ సందర్భంగా డిఎస్పీ హేమంత్ కుమార్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్ ఎస్సై రిజ్వాన్ గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వస్త్రాలు పంపిణీ చేసిన మైనార్టీ నాయకుడు

గోరంట్ల, మేజర్ న్యూస్ : అభిమాన యువ నాయకుడు నిమ్మల యువశేఖర్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు



వస్త్రాలు మైనార్టీ నాయకుడు షామీర్ పంపిణీ చేశాడు. నిమ్మల యువశేఖర్ 46వ పుట్టినరోజు సందర్భంగా షామీర్ భాష పలువురి పేదలకు వస్త్రాలు యువశేఖర్ దంపతుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. భవిష్యత్ లో మరిన్ని పుట్టినరోజు జరుపుకోవాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణితో పాటు మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు వట్టి ఆంజనేయులు, పులగంపల్లి శ్రీనివాసులు, దుబ్బశీనా, సోడాల సనావుల్లా, జనసేన కావేరి నాగమణి, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి అదృశ్యం

**కేసు నమోదు**

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని కరావులపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని కరావులపల్లి గ్రామానికి చెందిన ఉమామహేశ్వర్ రెడ్డి కుమారుడు సి పవన్ కుమార్ రెడ్డి (17) అనంతపురంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం



చదువుతున్నట్లు తెలిపారు. అయితే ఆధార్ అప్డేషన్ కోసం ఇంటికి వచ్చి ఆధార్ అప్డేషన్ చేసుకుని, గత 24వ తేదీన కళాశాలకు వెళ్తానని ఇంటి నుండి వెళ్ళాడు. అయితే కళాశాల నుండి పవన్ కుమార్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి కళాశాలకు రాలేదని ఫోన్ ద్వారా సమాచారం. రావడంతో వెంటనే తల్లి సుభాషిణి గోరంట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నాగవనపల్లి తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఎంజరప్ప వారి నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి హాజరైనారు. హాజరైన అతిథులకు మాజీ ఉప సర్పంచ్ ఎంజారప్ప పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మారుతి ప్రసాదు, మాజీ మండల కన్వీనర్ సూరిద్రప్ప, యువ నాయకుడు నాగవనపల్లి మంజునాథ్, ఎంపీటీసీ లింగరాజు, మాజీ డీలర్ సిద్దేశ్వరప్ప, డీలర్ నాగరాజు,



రాఘవేంద్ర, స్టూడియో హనుమంతరాయ, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, సిద్ధప్ప, చిట్టినడుకు మహాలింగప్ప, నాగవనపల్లి హనుమంతరాయ, డీలర్ సమసిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామగిరిలో ప్రజా దర్బార్

**-పాల్గొననున్న ఎమ్మెల్యే. పరిటాల సునీత**

రామగిరి మేజర్ న్యూస్: ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ప్రజా దర్బార్ ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. నేడు రామగిరి మండల కేంద్రంలో ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొననున్నట్లు రామగిరి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మీ సమస్యలు అన్ని అర్జీ రూపంలో రాసుకొని ఆధార్, ఫోన్ నెంబర్ వంటి వివరాలను అందించాలని వారు



తెలిపారు. నేడు మధ్యాహ్నం రెండు గంటల నుంచి రామగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బారు జరుగుతుందని వారు తెలిపారు.

## పశువుల దాణా పంపిణీ

**తాడిమర్రి మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం%-2 పరిధిలో గురువారం పశువుల దాణా పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పశువైద్యాధికారి యోనస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దాదాపు 200 పశువుల దాణా ప్యాకెట్లు రైతులకు పంపిణీ చేశారు.



ప్రతి ప్యాకెట్ 50 కిలోలు బరువుండగా, ఒక్కొక్కటి ధర రూ.600గా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. దాణా అందజేత కోసం రైతులు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ముందుగా ఏర్పాటు చేసిన జాబితా ప్రకారం మాత్రమే పంపిణీ చేయడం వల్ల మిగిలిన వారు నిరాశకు గురయ్యారని రైతులు పేర్కొన్నారు.రైతులు చేసిన వినతిని పరిశీలించి, మరిన్ని దాన ప్యాకెట్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారు. త్వరలోనే అదనపు స్టాక్‌ను అందుబాటులోకి తేవడానికి పైస్థాయి అధికారులకు నివేదిక పంపనున్నట్లు పశువైద్యాధికారి యోనస్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాజెక్టు లక్ష్యం అనేది ఒక మంచి ప్లాట్‌ఫారం..

**ఎంపీడీవో సాయి మనోహర్.**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ప్రాజెక్ట్ లక్ష్యము అనేది ఒక మంచి ప్లాట్ఫారం అని ఎంపీడీవో సాయి మనోహర్, ఎం ఈ ఓ లు రాజేశ్వరి దేవి గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో యంగ్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో



సాయి మనోహర్, ఎం ఈ ఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి నుంచి స్కిల్స్ డెవలప్ చేసుకొనుటకు దానికి ఉపయోగపడుతుందని తెలియజేశారూ ప్లాస్టిక్ పొల్యూషన్ పైన, ఎం జె పిపాఠశాల విద్యార్థు లు చక్కగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల నష్టాలు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ప్రజల్లో తీసుకురావాల్సిన చైతన్యము గురించి చక్కగా మాట్లాడడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి ఎం జె పి రేగాటి పల్లి విద్యార్థులు రెండవ బహుమతి, కేజీబీవీ మోటుమర్ల విద్యార్థులు మూడో బహుమతి, చిగిచెర్ల విద్యార్థులు గెలుచుకోవడం జరిగింది అని తెలిపారు. వీరందరికీ ఎంపీడీవో, ఎంఈఓ లు బహుమతి ప్రధానం చేశారు. ఏడి.నబి రసూల్ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏజీపీగా లాయర్ ఎంపీ సుబ్బారావు ఎంపిక

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం సీనియర్ అండ్ జూనియర్ కోర్టు నందు ఏజీపీ గా (అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్) ధర్మవరం సీనియర్ అండ్ జూనియర్ కోర్టు నందు లాయర్ గా విధులు నిర్వహిస్తున్న వీరిని నియమించారు. ఇకనుంచి లాయర్ సుబ్బారావు న్యాయవాదిగా సివిల్ అండ్ క్రిమినల్ కేసులందు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయనున్నారు. ఈ నియామకంపై ధర్మవరం న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.



## ఆర్ మరువ పల్లిలో "రైతన్న - మీకోసం"

**రొద్దం, మేజర్ న్యూస్ :** రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి జి రాజేష్ ఆధ్వ ర్యంలో ఆర్ మరువ పల్లి గ్రామంలో గురువారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న దాత సుఖీభవ పిఎం కిసాన్ డబ్బులు పడని వారు రైతు



సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు సేవా కేంద్రంలో జిప్సం, జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది నరసింహమూర్తి, జాఫర్ వలి, తెదేపా నాయకులు సత్య శేఖర్, చల్లా జానకి, జయ రాములు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** వర్షాలు బాగా కురిసి పాడి పంటలు కళకళలాడి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మండలంలోని వంక మద్ది గ్రామంలో మారెమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవ నిర్వహించారు. వంకమద్ది గ్రామంలో ప్రజలు విరాళాలతో నూతనంగా నిర్మించిన మారెమ్మ ఆలయంలో గురువారం ప్రత్యేక అర్చకులచే అంగరంగ వైభవంగా మారెమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజలు వేడుకగా నిర్వహించారు. ఈ పూజలకు గ్రామంలోని మహిళ లందరూ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజలకు హాజరు అయినా ప్రజలందరికీ తీర్థప్రసాదాలతో పాటు గ్రామస్తుడైన మావిళ్ళ రవీంద్ర అన్నదాన వసతి ఏర్పాటు చేశాడు.

## శ్రీ అచలేశ్వర దేవాలయంలో ఘనంగా గోపుర కలశ స్థాపన, కుంభాభిషేక మహోత్సవం



**హిందూపురం మేజర్ న్యూస్:–** స్థానిక పట్టణం లోని టీచర్స్ కాలనీ నందు ఉన్న శ్రీ అచలేశ్వర దేవాలయంలో గురువారం కలశ స్థాపన, మహా కుంభాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున గణపతి పూజ, శ్రీ అచలేశ్వర స్వామి కలశములకు మహా రుద్రాభిషేకం, గణపతి హోమం, నవగ్రహ హోమం, శ్రీ మృత్యుంజయ, నక్షత్ర ఆయుష్య హోమం, మహా కుంభాభిషేకం, పూర్ణాహుతి, అలంకరణ సేవ, మహా మంగళ హారతి ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ అచలేశ్వర స్వామి వారి కరుణా కటాక్షాలు చల్లని దీవెనలు ఎల్లవేళలా పుర ప్రజల పైన ఉండాలని ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మెలగాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాస్కర్ (బాచి), శ్రీ అచలేశ్వర ఆలయం అభివృద్ధి కమిటీ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా హరికృష్ణ బాలాజీ



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండల ఎంపీడీవోగా హరికృష్ణ బాలాజీ గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఎంపీడీవో ను టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆపై ఎంపీడీవోకు పూలమాల వేసి, దృశ్యాలువకప్పి సన్మానించారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవోను కోరారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారు పల్లి క్రాస్ లో గురువారం ముద్దన్నగారిపల్లి బూత్ కన్వీనర్ నల్లసానినరసింహులు, కురుమామిడి సర్పంచ్ సివిఎస్ సుధాకర్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమగు రక్త పరీక్షలు, స్కానింగ్స్, ఉచితంగా మందులు అందించడం జరిగింది. అవసరమైన వారికి అత్యాధునిక పద్ధతి ద్వారా కోత ,కొట్టు లేకుండా లేజర్, ల్యాప రోస్కోపీ పద్ధతిలో ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుండి 3 గంట ల వరకు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వైద్య శిబిరం ఏర్పాటుకు సహకారం అందించిన బూత్ కన్వీనర్ నల్లసాని నరసింహులుకి వైద్య బృందం సత్కరించడం జరిగింది.

## రోడ్డు పనులు పరిశీలించిన పీఆర్ అధికారులు

**మడకశిర, మేజర్ న్యూస్:** మండలంలో గురువారం పీఆర్ ప్రాజెక్ట్ అధికారులు పర్యటించారు. పీఆర్ ప్రాజెక్ట్ ఈ ఈ శంకరయ్య, డీఈ వెంకటేశులు, ఏఈ విశ్వనాథ్ పర్యటించి రూ.2.13 కోట్లతో చేపట్టిన సీరంగాపురం, దేవన్న పాళ్యం, హారే సముద్రం రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించారు. నాణ్యతతో రోడ్డు పనులు చేయాలని సదరు కాంట్రాక్టర్ ను వారు ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని పి ఆర్ అధికారులు తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఆర్డీఓ పంజా

- రెండు ట్రిప్పర్లు..మూడు ట్రాక్టర్లు సీజ్
- ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటాం ఆర్డీవో మహేష్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గురువారం మండల పరిధిలోని కొడవండ్లపల్లి సమీపాన ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, పర్మిట్లు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను, రెండు ట్రిప్పర్లను ఆర్డీఓ మహేష్ సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తోందని, కొందరు స్వార్థపరులు ఎటువంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే ఇసుక అక్రమ రవాణా నివారణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇసుక అక్రమ రవా ణాపై సమాచారాన్ని ప్రజలు ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. దొరిగల్లు, ముదిగుబ్బ గ్రామాలలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులు, గ్రామ సమస్యలను అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవా లని, ప్రతి పిటిషనర్ కు సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని, ఫిర్యాదులను వినతులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని, వినతులు, ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో ప్రకటించి తక్షణ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ నారాయణస్వామికి సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గరికపల్లిలో తీవ్ర విషాదం



### బాలుడి హత్యతో.. శోకసంద్రంలో తల్లిదండ్రులు



**తలుపుల /నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** తలుపుల మండలం గరికపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన గంగాధర్, చంద్రకళ దంపతుల కుమారుడు హర్షవర్ధన్ (4) మేనమామ ప్రసాద్ హత్య చేసిన సంఘటనతో ఒక్క సారిగా ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గరికపలికి చెందిన గంగాధర్ కుమారుడు హర్షవర్ధన్ బుధవారం మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని తలుపుల పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై పోలీసులు నాలుగు బంధాలుగా ఏర్పడి విచారణ చేపట్టారు. హర్షవర్ధన్ మేనమామ ఆయన ప్రసాద్ నంబులపూలకుంట మండలంలోని మర్రికొమ్మదిన్నె గ్రామ సమీపంలో హత్య చేసి పడేశాడు. అనుమానంతో ఆ ఇంటి అల్లుడైన కదిరి రూరల్ సీఐ నాగేంద్ర విచారించగా.. హర్షవర్ధన్ హత్య ప్రదేశాన్ని చూపించి నట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై గురువారం పుట్టపర్తి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంఘటన స్థలాన్ని కదిరి రూరల్ సీఐతో పరిశీలించారు. ఆపై వీఆర్వో పంచనామా చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇందులో ఎన్పికుంట తనకల్లు, తలుపుల, నల్లచెరువు, మండలాల పోలీసులు పాల్గొన్నారు. కాగా మేనమామ చేతిలో హత్యకు గురైన బాలుడు హర్షవర్ధన్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. వారి రోధన చూసి పలువురు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. నిందితుడైన ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలంటూ గరికపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడిని పరామర్శించిన మాజీ మంత్రి పల్లె



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండలం లో అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహించిన విశ్రాంతి ఉపాధ్యాయుడు రమణప్ప గత కొన్ని రోజులు అనారోగ్యం తో ఇంటి వద్దనే విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకొని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. విశ్రాంతి ఉపాధ్యాయుడు రమణప్ప అప్పటి ఎమ్మెల్యే, నాయకులు తో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ నుంచి జ్ఞాపిక అందుకున్న విద్యార్థిని భువన



**అగళి మేజర్ న్యూస్:** 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని రాజ్యాంగ స్వీకరణ దినోత్సవం సందర్భంగా మడకశిర నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఎం.ఎస్.భువన ను సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ నుంచి జ్ఞాపిక ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మడకశిర నియోజకవర్గస్థాయిలో జరిగిన భారత రాజ్యాంగం రూపకల్పనకు దారి తీసిన పరిస్థితులు రాజ్యాంగ నిర్మాతల గురించి జరిపిన పోటీలలో నియోజకవర్గస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను నిరూపించి తమ పాఠశాలకు తమ గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థిని భువనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్ రెడ్డి విద్య కమిటీ చైర్మన్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది చిత్రలింగప్ప మరియు గ్రామస్తులు అభినందించారు.

## ఆదర్శ రైతు సంఘం వార్షిక మహాసభలు



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు గురువారం ఆదర్శ రైతు సంఘ సమావేశం మహాసభను ఆదర్శ రైతు సంఘం మండల అధ్యక్షులు సాంకేతిక, సహాయకులు వాసన సంస్థ వారిచే నిర్వహించారు. ఆదర్శ రైతు సంఘం వార్షిక మహాసభ ఇది మూడో మహాసభ గా వార్షిక మహాసభ జరుపుకోవడం జరుగుతుందని గత పాలక వర్గ సభ్యులు వనజమ్మ తెలియజేయడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరం లో జరిగిన లావాదేవీలు, కార్యకలాపాలను వార్షిక నివేదిక ద్వారా చదివి వినిపించడం జరిగింది. వాసన్ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ ఉత్తప్ప మాట్లాడుతూ ఆదర్శ రైతు సంఘం అనేది రైతుల కోసం ఏర్పాటు అయినదని ఈ రైతు సంఘం రైతులకు సేవ చేసే కోసం ఏర్పాటు అయింది. ఈ రైతు సంఘాన్ని మీరే నడుపు కోవాలని పాలకవర్గ సభ్యులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆదర్శ రైతు సంఘం ద్వారా హెచ్డిఎఫ్సి బ్యాంక్ పరివర్తన ప్రోగ్రామ్ ద్వారా రైతులకు అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో వాసన్ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ ఉత్తప్ప వెలుగు ఏపిఎం భారతి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వాసన సంస్థ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాడీవేడిగా
# కౌన్సిల్ సమావేశం..

**కౌన్సిల్ తీర్మానం లేకుండా పనులు ఎలా చేస్తారు**
**ఆధికారుల కౌన్సిలర్లు మధ్య వాగ్వివాదం**



**గుత్తి, మేజర్ న్యూస్ :** కౌన్సిలర్లు తీర్మానం లేకుండా పనులు ఏలా చేస్తారని కౌన్సిలర్లు మున్సిపల్ ఆధికారులపై ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలో మునిసిపల్ కార్యాలయంలో నికౌన్సిల్ హాల్లో మునిసిపల్ చైర్మెన్ వన్నూర్ బి అధ్యక్షతన కమీషనర్ జబ్బర్ మీయా అధ్వర్యంలో సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆధికారులు అజేండా చదువు తున్న సమయంలో గత సమావేశంలో తెలిపిన సమస్యలు పరిష్కారం కాలేదని మునిసిపల్ వైస్ చైర్మన్ వరలక్ష్మి, కౌన్సిలర్ వరధరాజులు, ఫారుక్ ఆధికారులను నిలదీశారు. అజేండాలో కౌన్సిలర్లు తీర్మానం లేకుండా ఎలాంటి సమాచారం లేకుండా వార్డులలో డ్రైనేజీలు రోడ్లు ఎలా వేస్తారని కాసేపు అరుపులతో కౌన్సిలర్లు డిఇ సంబందిత ఆధికారుల మద్య వాగ్వివాదం కొనసాగింది. అంతేకాకుండా ఆధికారులు ఆధికార పార్టీకి కొమ్ముకాస్తు పసుపురంగు పుసుకొని ప్రవర్థిస్తు న్నారని ఆరోపించారు. వార్డులలో తాగునీటి సమస్య తో పలుసమస్యలు తాండ విస్తుంటే వాటిని పట్టించుకోకుండా టిడిపి నాయకులకు అదాయం సమకూర్చే పనులు చేపడుతు ఆధికారులు దిగజారి పొయారన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే పనులను చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో కౌన్సిలర్లు నజీర్, శివ, అరవింద్, రూతమ్మ, ఖాజా తదితర కౌన్సిలర్లు, మునిసిపల్ ఆధికారులు పాల్గొన్నారు.


## జనం కోసమే
### సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
**ఎన్. లక్ష్మీనారాయణ**
ఫోన్ నెంబర్ : 63011 07116


# ఎంఐజి లేఅవుట్‌లలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి..

**ప్రత్యేక గ్రీవెన్స్ లో పలు అర్జీలు స్వీకరించిన అహుడ**
**చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్పర్సన్**
**జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఏర్పాటుచేసిన ఎంఐజి లేఅవుట్ లు, ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ లలో అభివృద్ధి పనులు వేగవంతం చేసి, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని అహుడ చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మలు అహుడ అధికారులను ఆదేశించారు. గురువారం అహుడ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో వారు పలు అర్జీలను స్వీకరించారు. గ్రీవెన్స్ కు వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో చైర్మన్ టీసీ వరుణ్ మాట్లాడుతూ.. అహుడ పరిధిలో ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలని, అక్రమ లేఅవుట్లు వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎం ఐ జి లేఅవుట్ లలో ప్రతి ప్లాట్ కొనుగోలుదారుడు కి మెరుగైన సేవలు అందాలన్నారు. అనంత నగరంలో పింక్ టాయిలెట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కెఎండి ఇషాక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుష్యంత్, సరస్వతి, డి ఈ రేవంత్, జేపీవో హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో పాపం రాంబాబు..

**పదోన్నతికి నోచుకోని ఎ టు క్లర్క్..**






అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయం రెవెన్యూ విభాగంలో అన్ని అర్హతలు ఉన్న ప్రమోషన్ కు నోచుకోని ఏ టు క్లర్క్ పట్ల అందరూ అయ్యో పాపం రాంబాబు అంటూ సానుభూతి చూపు తున్నారు. మండల రాంబాబు సీని యర్ అసిస్టెంట్ పోస్ట్ కోసం ఆరు నెలలుగా ఎదురుచూస్తున్నప్పటికీ పదోన్నతి మాత్రం లభించడం లేదు. పదోన్నతి కల్పించని పక్షంలో అన్ని అర్హతలు ఉండి మరో నాలుగు సంవత్సరాలలో రిటైర్డ్ కావలసిన ఈ ఉద్యోగికి ఇంక్రిమెంట్ శాలరీ సీనియారిటీ సర్వీస్ లాస్ అవుతుందని సీనియర్లు చెబుతున్నారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగుల మధ్య ఉన్న విభేదా లతో పదోన్నతులు ఆగిపోయినట్లు తెలిసింది. అయితే అర్హత లేకపోయినప్పటికీ కొందరు నగర పాలక సంస్థలు కొలువులు వెలగబెడు తున్న విషయం విధితమే. వారి బాగోతం గురించి మరో కథనంలో చర్చిద్దాం.

# ఏజీఎస్ రెడ్డి ఫౌండేషన్ ప్రమీలమ్మ ఔదార్యం

**విద్యార్థులకు నోట్ పుస్తకాలు.. చీర సంచులు పంపిణీ..**
**వినూత్నంగా అత్యవసర టోల్ ఫ్రీ నంబర్లు ముద్రణ..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** విద్య ఇద: జగత్ అన్న లోక సూక్తిని సంకల్పంగా మలుచుకున్న ఏ జి ఎస్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ప్రమీలమ్మ పేద విద్యార్థులకు విశేష సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు నాలుగు లక్షల నోటు పుస్తకాలు ఉచితంగా అనంతపురం జిల్లాలో పంపిణీ చేసిన ప్రమీలమ్మ తాజాగా బెలుగుప్ప మండలం విరుపపల్లె, బెలుగుప్ప ఎస్సీ కాలనీ, బెలుగుప్ప తాండ, కోనంపల్లి ఎంపీ యుఎ ఎస్ పాఠశాలలో విద్యన భ్యసిస్తున్న విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. అదేవిధంగా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా పుస్తకాలతో పాటు చీర సంచులు అందజేయడం విశేషం. ఈ ఏడాది విద్యార్థులకు పంపిణీ చేస్తు న్న 65 వేల పుస్తకాలలో అందరికీ అవసరమైన వివిధ టోల్ ఫ్రీ నెంబర్లను ముద్రించడం విశేషం. పేద విద్యార్థుల విద్యోన్నతికి ప్రమీలమ్మ చేస్తున్న కృషి అజరామరమని పలువురు కొనియాడుతున్నారు.



# చెత్తలో ఆసుపత్రి..

**కాంట్రాక్టర్ కనుసన్నల్లో వ్యవహారం**
**అధికారులు మామూళ్ల మత్తులో**
**పర్యవేక్షణ గాలికి**





**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తోపాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పారిశుధ్యం పూర్తిగా అటకెక్కింది. దీంతో తొక్కలో ఆసుపత్రి చెత్తలో ఆసుపత్రిగా మారిపోయింది. ఇక్కడి అధికారులకు ఏమాత్రం పర్య వేక్షణ బాధ్యతను పూర్తిగా మరి చిపోయి సదరు నూతన కాంట్రాక్టర్ అందిస్తున్న మామూళ్ల మత్తులో తూగుతూ ఆసుపత్రి వ్యవహారాన్ని పూర్తిగా అట కెక్కించేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకునే అధికారులు తాము పెట్టే కారు వద్ద ఇటీవల చెట్లను నరికి వేసిన కొమ్మలు వాటి ఆకులు చేరి తీవ్ర అసౌకర్యంగా మారుతున్న వారు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కూడా అదే తంతు కొనసాగుతోంది. ఆసుపత్రి ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను చేయాల్సిన అవసరం ఎంతో ఉండగా నూతన కాంట్రాక్టర్ ఏమాత్రం వాటిని పట్టించుకోకుండా అధికారులతో కాంట్రాక్టర్కు సంబంధించిన ఓ వ్యక్తి చట్టా పట్టాలు చేసుకుని తిరుగుతున్నారు. దీంతో అతని అడుగులకు మడుగులు ఒత్తుకుంటూ వీరు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక పర్యవేక్షించాల్సిన అధికారులు కేవలం తమ ఆధునికంగా తీర్చిదిద్దుకున్న క్యాబిన్ లో సేద తీరుతూ రోగుల బాధలను ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మొత్తం చెత్త మయంగా మారిన కనీస పర్యవేక్షణ బాధ్యతను మరిచిపోయిన అధికార యంత్రాంగం తమ అధికార దుర్వినియోగానికి పాల్పడు తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్చ పై ర్యలు తీసుకొని ఆసుపత్రి ప్రాంగణంలో నెల కొని ఉన్న అపరిశుభ్రతకు పరిశుభ్రతను జోడించాలని కోరుతున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామానికి చెందిన వైయస్సార్సీపి నాయకులు గజ్జక్క గారి రామాంజనేయులు కుమారుడు మధు వివాహము కళ్యాణదుర్గంలోని ముదిగల్ రోడ్ లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఉరవకొండ నియోజవర్గ ఇన్చార్జి వైసిపిమాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దుదేకుంట రామాంజనేయులు, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, రామనేపల్లి సర్పంచ్ రమేష్, దేవనాత్ రెడ్డి, హనుమంత రాయుడు, రేవన్న, సోమప్ప, మార్కెట్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ వీరాంజనేయులు, దుద్దేకుంట మాజీ సర్పంచ్ ఎర్రి స్వామి మరియు బెలుగుప్ప మండల గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి : యుటిఎఫ్



రామగిరి మేజర్ న్యూస్: సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రభుత్వం అన్ని మేనేజ్మెంట్ల వారికి కూడా టెట్ క్వాలిఫై అవ్వాలి అనడం ప్రభుత్వ నిర్ణయం అయినప్పటికీ 2010 కంటే ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపులు ఇవ్వకపోవడం చాలా ఇబ్బంది కరం. ప్రభుత్వం వెంటనే స్పందించి టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు చేయాలని సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వెయ్యాలని రామగిరి మండల యుటిఎఫ్ శాఖ అధ్యక్షులు బాలగొండ్ల శివయ్య , ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్ మండల నాయకులు గోపాల్ రెడ్డి, కృష్ణ తేజ, ఆదినారాయణ ,రామకృష్ణారెడ్డి , గద్దం రామ్మోహన్, శివారెడ్డి , సంజీవ్ కుమార్, ప్రసాద్ తదితరులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ విద్యారంగం ప్రయోగాలకు నిలయంగా మారుతుందని, ఉపాధ్యాయులపై పరీక్షల భారం ఎక్కువగా ఉంటుందని పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక నుండి సెలవులు ఆదివారాలు మినహాయింపు నివ్వాలని కోరారు . అలాగే ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని బోధ నేతర కార్యక్రమాల నుండి విముక్తి చేయాలని అప్పుడే క్వాలిటీ ఎడ్యుకేషన్ సాధ్యమవుతుందని అన్నారు. పెండింగ్లో ఉన్న డి ఏ లను పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని , సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని యూటీఎఫ్ రామగిరి మండల పక్షాన మండల నాయకులు డిమాండ్ చేశారు.

## కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినికి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం అయిన పుట్టపర్తి లోని శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ వారు "రాష్ట్ర స్థాయి వ్యాస రచన – 2025" పోటీలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. డిగ్రీ స్థాయిలోని విద్యార్థులకు "నన్ను నేను మార్చుకుంటే ప్రపంచం మారుతుంది" అనే అంశం కేటాయించి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణం లోని స్థానిక కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు పలు బహుమతులు పొందారు. అందులో భాగంగా జిల్లా స్థాయిలో ప్రథమ సంవత్సరం బి.ఏ చదువుతున్న పి. నీరజ ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాశాలల వారీ గా ఇంగ్లీష్ మీడియంలో సి భాను ప్రకాష్ బి.కాం తృతీయ సంవత్సరం ఎస్. దూద్ పీర్ బి.కాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు రావడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా తెలుగు మాధ్యమం లో చదువుతున్న ఎస్ అలేఖ్య బి.ఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థినికి ప్రథమ బహుమతి పొందారని తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థులకు అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**భక్తి పారవశ్యంలో మరవపల్లి**



తాడిమర్రి మేజర్ న్యూస్ : భక్తజన సందోహం, స్వామి నామస్మరణతో మరవపల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. అయ్యప్ప స్వామి వారి 41 రోజుల మండల దీక్ష ముగింపును పురస్కరించుకుని గురువారం గ్రామోత్సవం అత్యంత వైభవంగా, కన్నులపండుగగా జరిగింది. ఉదయం అయ్యప్ప స్వామి భజన మందిరం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మహాగణపతి పూజ, పడిపూజ, సహస్ర నామ పూజలను గురు స్వాములు వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం మధ్యాహ్నం భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 5 గంటలకు ప్రత్యేకంగా అలంకరించిన రథంపై కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తి గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరారు. గ్రామోత్సవంలో డప్పు వాయిద్యాలు, కోలాటాలు, కులుకు భజన బృందాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఊరేగింపు మరింత శోభను తెచ్చాయి. వందలాది అయ్యప్ప మాలధారణ స్వాములు, కన్నెస్వాములు "శరణం అయ్యప్ప" నామస్మరణ చేస్తూ ఉత్సవంలో పాల్గొన్నారు. స్వాముల నృత్యాలు భక్తి పారవశ్యాన్ని కలిగించాయి. గ్రామంలోని మహిళలు స్వామి ఊరేగింపు మార్గంలో ముగ్గులు వేసి, పళ్లు, పూలు, కొబ్బరికాయలు సమర్పించి హారతులు ఇచ్చారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఊరేగింపు తిరిగి ఆలయానికి చేరుకుంది. అనంతరం స్వామివారికి మంగళహారతి ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గురు స్వామి మాట్లాడుతూ, గ్రామోత్సవానికి స్థానిక ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు..

## అభిమానుల మధ్య కోలాహలంగా యువశేఖర్ జన్మదిన వేడుకలు

**అయ్యప్పలకు అన్నదానం**



గోరంట్ల , మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకుడు నిమ్మల యువశేఖర్ జన్మదిన వేడుకలు వేడుకలు అభిమానులు మధ్య కొలహలంగా నిర్వహించారు. ఆయన 46 జన్మదిన సందర్భంగా మారవాంజనేయ దేవాలయంలో అభిమానులు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం బస్టాండ్ కూడలిలో ప్రత్యేక కంగా ఏర్పాటు చేసి యువశేఖర్ చేత కేక్ కట్ చెంచి అభిమానులకు నాయకులకు పంచారు అలాగే యువశేఖర్ చేతుల మీదుగా పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తదుపరి చిత్రవతి నది ఒడ్డున వున్నా అయ్యప్ప స్వామి దేవాలయంలో మాల ధరించి దీక్షలో వున్నా సుమారు 200 మంది అయ్యప్పలకు అన్నదానం చేసారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు యువశేఖర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి విద్యాధరిణి, సింగింగ్ విండో అధ్యక్షులు రవి మోహన్, రూషభ దేవుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్ బాషా, ఫిరోజే బాషా, నరేష్, రామచంద్రతో పాటు పెద్ద ఎత్తున అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

### అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేసిన

## పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

**కుటుంబసభ్యులు, సన్నిహితులతో కలిసి కాలినడకన గిరి ప్రదక్షణ**



రామగిరి మేజర్ న్యూస్ తమిళ నాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరుణాచలం క్షేత్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దర్శించుకున్నారు. గురువారం తెల్లవారుజామున అరుణాచలం చేరుకున్న సునీత, శ్రీరామ్ తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి గిరి ప్రదక్షణ చేశారు. కాలినడకన గిరి ప్రదక్షణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో అరుణాచలేశ్వరున్ని, పార్వతీదేవి (అపీత కుచాంబిక) అమ్మవారిని దర్శించుకున్నారు. అరుణాచలేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం మొత్తాన్ని సందర్శించారు. అక్కడి ప్రాముఖ్యతను అర్చకులు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నామని.. ఇన్ని రోజులకు అరుణచలేశ్వరుడు ఆ అవకాశాన్ని కల్పించారన్నారు. గిరి ప్రదక్షణ చేసిన తర్వాత మనసు ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జీవనజ్యోతి విద్యార్థిని



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 21వ తేదీన అనంతపురంలోని ఆర్.డి.టి స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిలిచి అండర్ 19 రాష్ట్రస్థాయి జూడో పోటీలకు తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నా విద్యార్థిని ఎన్. సాయి వైష్ణవి ఎంపికయింది అని జీవన్ జ్యోతి ఉన్నత పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థిని ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు సత్యసాయి జిల్లా చిగిచెర్ల గ్రామంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత, కరస్పాండెంట్ సిస్టర్ రిన్సీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ప్రజా దర్బార్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి...

**తెలుగు యువత అధ్యక్షుడు బ్రహ్మ**



రామగిరి మేజర్ న్యూస్: ప్రజా దర్బార్ అనేది ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేస్తుందని రామగిరి మండల తెలుగు యువత అధ్యక్షుడు బ్రహ్మ పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు రామగిరి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బారు నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రజా దర్బార్ కు మన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తెలుగు యువత అధ్యక్షుడు బ్రహ్మ మాట్లాడుతూ ప్రజా దర్బార్ అనేది ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వం లేదా ప్రజా ప్రతినిధుల ముందు ఉంచడానికి ఏర్పాటు చేయబడిన ఒక వేదిక అని, ఇది ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను నేరుగా అధికారులకు వివరించి తక్షణ పరిష్కారాలను కోరడానికి అవకాశం కల్పిస్తుంది అని, ఇలాంటి సువర్ణ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని తమ సమస్యలకు తక్షణ పరిష్కారాలను పొందాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## అన్నదాతల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- మండల కన్వినర్ గుత్త బాలకృష్ణ చౌదరి**



గోరంట్ల, మేజర్ న్యూస్ : అన్నదాతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మండల కన్వినర్ గుత్త బాలకృష్ణ చౌదరి అన్నారు. మండల ఎగువ గంగంపల్లి, దిగువ గంగంపల్లి గంగంపల్లి తాండా గ్రామాలలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ లబ్ధిదారులతో రైతన్న మీకోసం కార్యక్రమంలో గోరంట్ల సర్పంచ్ సరోజ నాగేనాయక్, నిమ్మల శ్రీధర్ తో పాటు ఆయన పాల్గొన్నారు. గ్రామాలలో ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు రెండు విడతలుగా వ్యవసాయ చేయూత నగదు జమ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 17, 18వ వార్డులో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

### వార్డుల కమిటీలు ఏర్పాటు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో 17, 18వ వార్డులలో పలని నగర్ నందు రచ్చబండ మరియు కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి హిందూపురం వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ టిఎన్ దీపిక హాజరయ్యారు. మనోజ్ (మింటూ ) అమనుల్లా ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దీపికమ్మ మాట్లాడుతూ 2029లో వైఎస్సార్సీపీ కార్యకర్తల పాలన ప్రారంభం కాబోతోందని జగన్ 2.0కి రథ సారథులు కార్యకర్తలే అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కాలేజీలు



ప్రారంభమయ్యాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పనులు అంతంత మాత్రమేనని, కూటమిని కూకటి వేళ్లతో పీకేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం వార్డులలో కమిటీలను ఏర్పాటు చేసి, రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ మన్సూర్, 18వ వార్డు ఇన్చార్జ్ మనోజ్ మింటు, స్థానిక 17వ వార్డు నాయకులు వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ సహాయ కార్యదర్శి అమానుల్లా, స్వామి, షాజహాన్, సత్తి శివ, సుహేల్, మారుతి ప్రసాద్, అభిషేక్, అమర్, లోకేష్, జంగం చందు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి(ఎన్ఎస్ఎస్)



**పామిడి మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని,ఒక మొక్క నాటితే పెరిగి పెద్దయి చెట్టు అవుతుందని ప్రతి ఒక్కరు చెట్లు నాటితే ఊరంతా మహా వనమైతుందని ఎన్ఎస్ఎస్, పిఓ అక్కులన్న పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు ర్యాలీ నిర్వహించారు. అలాగే రెండవ రోజు గురువారం మండలంలోని నీలూరు గ్రామంలోని పాఠశాల ఆవరణముతో పాటు గ్రామంలోని వీధులలో ఖాళీ స్థలాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజల సమావేశవేదికపై పిఓ అక్కున్న, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని, వాటి వల్ల టీబీ, క్షయ, తదితర వ్యాధులు సంభవించవని వారు సూచించారు. చెట్లు దేశప్రగతికి మెట్లు, దీనివల్ల కాలుష్యం నివారణతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం లభించడం వల్ల ఆరోగ్యకరమైన జీవన బ్రతుకులు, సమృద్ధిగా వర్షాలు కురవడంతో నిరంతరం పచ్చదనం ఏర్పడుతాదన్నారు.ఈ కార్యక్రమంలో పిఓ అక్కులన్న, ఉప ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, హిస్టరీ అధ్యాపకుడు బివి. నారాయణరెడ్డి,పిడి.రామకృష్ణ, ఇంగ్లీష్ అధ్యాపకులు టి.గోపి, ఆ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం,ఎన్ ఎస్ ఎస్ యూనియన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ చైర్మన్ పూజారి తిమ్మప్ప కు ఘనంగా సన్మానం

### ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మల్లెల తిప్పేస్వామి

### దళిత బిడ్డకు అవకాశం ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేసిన మిత్రులు




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ సాయిరాం ఇండియన్ కార్యాలయంలో ఏజెన్సీ నిర్వాహకులు మల్లెల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ పూజారి తిమ్మప్పకి మిత్రులతో కలిసి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక దళిత బిడ్డకు పుర ప్రముఖుడిగా అవకాశం కల్పించడం పై ఎమ్మెల్యే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కి కృషి చేసి పార్టీ పెద్దలు నమ్మకాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూజారి తిమ్మప్ప మాట్లాడుతూ ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. నాపై నమ్మకం పెట్టి ఇంచార్జ్ చైర్మన్ గా అవకాశం ఇవ్వడం పై దళిత జాతి శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కి రుణపడి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తా అన్నారు. సన్మానించిన వారిలో రంగస్వామి ఆచారి, ఐదుకల్లు భాస్కర్, రఫిక్, కొత్తూరు ఈరన్న, రామాంజినేయులు ఉన్నారు.

## సీఎం రమేష్ మాతృమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు రైల్వే బోర్డ్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ మాతృమూర్తి రత్నమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు సీఎం రమేష్ స్వగ్రామం పొట్లదుర్తికి వెళ్లి సీఎం రమేష్ మాతృమూర్తి రత్నమ్మకు నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

## హిందూపురం నుండి మలుగూరుకు బస్సు సౌకర్యం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో హిందూపురం నుండి మలుగూరు గ్రామానికి ఏపీఎస్ఆర్టీసీ హిందూపురం డిపో బస్సు సౌకర్యం కల్పించడమైనదని డిపో మేనేజర్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బస్సు ప్రతి రోజు హిందూపురం నుండి మలుగూరు గ్రామానికి ఉదయం 7గంటలకు,10 గంటలకు, 11-30 మరియు సాయంత్రం 4 - 45 గంటలకు బయలుదేరునని అదే విధంగా మలుగూరు నుండి హిందూపురం కు ఉదయం 7- 45, మరియు 10- 45 గంటలకు మధ్యాహ్నం 12- 15 మరియు సాయంత్రం 5- 30 బయలుదేరుననీ మలుగూరు మరియు చుట్టూ ప్రక్కల గల గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇంటి నిర్మాణ ప్రక్రియకు దరఖాస్తు తేదీ పెంచాలి

### అర్జీదారులతో కిక్కిరిసిపోయిన సచివాలయాలు



**కనేకల్, మేజర్ న్యూస్ :** ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం పెట్టిన గడువు ఈ నెల 30వ తేదీతో ముగియనుండటంతో, కనేకల్ మండలంలోని 2.3 సచివాలయాల్లో గురువారం విపరీతమైన రద్దీ కనిపించింది. ఉదయం నుంచి వివిధ కాలనీలకు చెందిన మహిళలు, యువతీ యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో సచివాలయాలకు తరలివచ్చి తమ అర్హత పత్రాలను సమర్పించేందుకు పోటీపడ్డారు. ఇల్లు నిర్మాణం దరఖాస్తుల చివరి తేదీ వ్యవధి పెంచాలని ప్రజలు కోరుచున్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ ప్రక్రియను తప్పనిసరి చేసిన నేపథ్యంలో, ప్రతి అర్జీని ఆన్లైన్‌లో నమోదు చేయడానికి సచివాలయ సిబ్బంది నిరంతరం కష్టపడ్డారు. అయితే అర్జీల సంఖ్య ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటం, సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల రద్దీ ఎక్కువై గందరగోళ వాతావరణం నెలకొంది. కొంతమంది అర్జీదారులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, "సిఫార్సులు ఉన్నవారికే ఆన్‌లైన్‌లో అర్జీలు వేస్తున్నారు, మాకూ సమాన అవకాశం ఇవ్వాలి" అని ఆరోపించారు. దీనితో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొన్నా, సచివాలయ అధికారులు ప్రజలను శాంతింపజేశారు. సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ గడువు ముగిసేలోపు ప్రతి అర్హ దరఖాస్తుదారుని అర్జీని వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.

## ఎస్టి గురుకుల హాస్టల్ ప్రిన్సిపాల్, సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలి

### జడ్పిటిసి పాలే జయరాం నాయక్ డిమాండ్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎస్టి గురుకుల పాఠశాలలో ఆహారం తిన్న విద్యార్థినిలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కారకులు అయినా హాస్టల్ ప్రిన్సిపల్ మరియు సిబ్బందిని సస్పెండ్ చేయాలని గిరిజన వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు గోరంట్ల మండల జడ్పిటిసి పాలే జయరాం నాయక్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గిరిజన గురుకుల హాస్టల్ లో మౌలిక సదుపాయాలు లేవని గిరిజన పిల్లలను ప్రిన్సిపల్ మరియు సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని గిరిజన వెల్ఫేర్ హాస్టళ్లకు కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం కేటాయిస్తున్న అమలు పరచడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని అయన అన్నారు. ఎస్టి గురుకుల పాఠశాలలో హాస్టలలో సరైన%ఎ% భోజనం పెట్టలేకపోతున్నారని, దీనిపై అధికారులు వెంటనే స్పందించి గురుకుల పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆఫీసులో ఉచిత కంటి వైద్య మెగా శిబిరం




**యాడికి, మేజర్ న్యూస్ :** రాయలచెరువు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆఫీసు నందు ఉచిత కంటి వైద్య మెగా శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ శిబిరానికి దాదాపుగా 40 మంది దాకా రావడం జరిగినది. వారిలో 16 దాకా ఆపరేషన్ కు, ఎంపిక కావడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ శెట్టి మాట్లాడుతూ మా క్లబ్ తరపున ప్రతి నెల ఈ ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది, చాలామంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా పేదవారు, అదేవిధంగా గత నెల ఆపరేషన్లు జరిగిన వారికి చెకప్ చేసి కంటి అద్దాలు ఇవ్వడం కూడా జరిగినదని వివరించారు. వచ్చిన వారికి భోజన వసతి అల్లా బకాష్ కల్పించడం జరిగినది. ఆపరేషన్ కు ఎంపికైన వారిని ఉచితంగా బస్సులో తీసుకుని వెళ్లి తిరిగి మరలా తమ గమ్యే స్థానాలకు చేర్చడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ అల్లా బకాష్, మురళీకృష్ణ, జయరామిరెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, శేషానంద రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగినది.

## తృటిలో తప్పిన ప్రమాదం

**బొమ్మనహల్ , మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బళ్లారి కళ్యాణదుర్గం ప్రాంతాల రహదారిపై గుంతలుపడి వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా ఏర్పడింది. బొమ్మనహాల్ సమీపంలోని ఓఫ్యాక్టరీ వాహనాలు భారీగా వస్తూ రహదారి గుంతల మయంగా మారడంతో వాహనాదారులకు ఇబ్బందిగా మారింది. గురువారం మండలంలోని ఉద్దేహాల గ్రామానికి చెందిన భాషా అనే వ్యక్తి ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయాడు, వెంటే వచ్చిన టిప్పర్ వాహనం బ్రేక్ వేసుకుంది. దీంతో ప్రాణం క్షణాల్లో మిగిలిపోయిందని, టిప్పర్ అదే వేగం వచ్చి ఉంటే పెద్ద ప్రమాదమే ఉండేదని స్థానికులు తెలిపారు.



ప్రమాదం నుండి తృటిలో తప్పించుకున్నారని అన్నారు. గుంతలను పూడ్చి రోడ్డును బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు మండలం మిడుతూరు నేషనల్ హైవే నందు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతిలు లేకుండా పామిడి పెన్నా నది నుండి గుత్తి కు ఇసుకను తరలిస్తున్న 5 ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

## వాల్మీకి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న వైసిపి నాయకులు కార్యకర్తలు..





**మడకశిర రూరల్ న్యూస్:**సత్యసాయి జిల్లా మడకశిర మండలం దిగువ రామగిరి గ్రామంలో మహర్షి వాల్మీకి నూతన విగ్రహావిష్కరణ,వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా..ఇంచార్జ్, ఈరలక్కప్ప,రొళ్ల జడ్పిటిసి,అనంతరాజు మాజీ మంత్రి హెచ్.పీ,నర్సే గౌడ్,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,మడకశిర బార్ అసోసియేషన్,అధ్యక్షులు,అశ్వత్, నారాయణ,జిబి,శివకుమార్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా..వైసిపి నాయకులు మాట్లాడుతూ..మహర్షి వాల్మీకి ఒక గొప్ప ఆదర్శ పురుషుడని ఆయన ఒక గొప్ప మహానుభావుడని వాల్మీకి బాటలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని మహర్షి వాల్మీకి గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు గ్రామ వాల్మీకి కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిగతూర్పి గ్రామం లో కోటి సంతకాల స్వీకరణ



**గుడిబండ మేజర్ న్యూస్ :** మండలం లో చిగుతుర్పి గ్రామం లో కోటి సంతకాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగా మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప మండల కన్వీనర్ డి ఎల్ ఎంజారే గౌడ్ ఈ కార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు ముఖ్య నాయకులు మల్లేష్ అశోక్ కుమార్ పీ జీ రంగనాథ్ప రాజు, జీ రాజు,నాగిరెడ్డిమాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ నాగరాజు, తిప్పేస్వామి పాతప్ప వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

### స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యమే లక్ష్యంగా..

## నూతన కమిటీల ఎంపిక

**-భారతీయ బీమ్ సేన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామాంజనేయులు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** త్వరలో జరిగే ప్రతి ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పిటిసి ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా ... నూతన కమిటీలను ఎంపిక చేస్తున్నట్లు భారతీయ భీమ్ సేన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం నగరంలో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రామాంజినేయులు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం నాయకులు .. పోరాటాలు నిర్వహించి.. అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తే.. ప్రజలు మన వెంట నడుస్తారని... ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి వెళ్లి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం భారతీయ భీమ్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న మన మల శంకర్ ను.. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకీగ్రీవంగా ఎంపిక చేశారు. సంఘం బలోపేతానికి.. రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేసు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాయల్ అమ్మిలి భాగ్యలక్ష్మి, జిల్లా యూత్ ప్రెసిడెంట్ మంచాల రాజు, గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు జై సురేష్, శింగనమల నియోజకవర్గం అధ్యక్షులు కణంపల్లి ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.

### మీ బెదిరింపులకు

# భయపడం

**మీ చేతనైతే తనను పదవి నుంచి దించు**

**దౌర్జన్యాలు,అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటాంలి**

**18 నెలలలో ఒక్క ముస్లింకు అయినా పదవి ఇచ్చావా**

**మేయర్ మహమ్మద్ వసీం**



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 27:** మీ అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలను ప్రశ్నిస్తే తనను మేయర్ పదవి నుండి దించుతా అని బయపెడతావా నీకు చేతనైతే తనను పదవి నుండి దించు అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు మేయర్ మహమ్మద్ వసీం సవాల్ విసిరారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో గురువారం నగర మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గతంలోనే మాపార్టీకి చెందిన ఇద్దరు, ముగ్గురుతో కుమ్మక్కు అయ్యి తనను దించాలని చూశారని,అతని చేతకాని తనంతో వారి పార్టీ నేతల నుండి చివాట్లు తిన్నా బుద్ధి రాలేదన్నారు.తనకు మేయర్ పదవినీవు ఇవ్వలేదని గుర్తించుకోవాలన్నారు.నగరంలో 48 స్థానాలు వైసీపీ గెలిచి కార్పొరేటర్ల మద్దతుతో నేను మేయర్ అయ్యానన్నారు.అదే విధంగా తన డివిజన్ పరిధిలో రూ2.46 కోట్ల అభిరుద్ధి పనులు చేశానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు.తన డివిజన్ పరిధిలోనే కాదు అన్ని డివిజన్ల పరిధిలోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మీ వైఫల్యం వల్ల పారిశుధ్యం అధ్వాన్నంగా తయారు అయ్యిందని కనీసం ఎంహెచ్ఓ ను కూడా తీసుకురాలేక పోయారని ఆయన విమర్శించారు.తనకు కానీ,మా కార్పొరేటర్లకు కానీ పనులు చేయొద్దని అధికారులకు ఎమ్మెల్యే హుకుం జారీ చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు.నగరంలో గతంలోను తిరిగాను,మీ ప్రభుత్వం వచ్చాక కూడా తిరిగానని నీవు ఇక్కడ ఉంటే తెలుస్తుందన్నారు.ప్రతి వారం విజయవాడ వెళ్లి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ను కలుస్తున్నానని చెపుతూ వీకెండ్ ఎమ్మెల్ అని మీరే ఒప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.18 నెలలలో ఎన్నో సార్లు కలిసినా నీ గురుంచి వారికి తెలిసి పైసా కూడా విడుదల చేయంది నిజం కాదా అని నిలదీశారు. ప్రతిసారి కంపోస్ట్ యార్డ్,ప్రోటాక్షన్ వాల్,అండర్ గ్రౌండ్ లకు అర్జీలు ఇచ్చానంటున్నారని ఎన్ని సార్లు అర్జీలు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా పందుల సమస్య ఎప్పుడూ ఉంటుందని మీరు 18 నెలల కాలంలో పందుల సమస్యకు ఏ ప్రయత్నం చేశారన్నారు. నగరపాలక నిధులతో పనులు చేస్తే అవి కూడా నీ ఖాతాలో వేసుకొంటూ మంచి నీకు చెడు మాకా అన్న విధంగా మాట్లాడటం తగదు అన్నారు.అదే విధంగా తనకు సిగ్గులేదా, మర్యాదగా మాట్లాడు అంటున్నారని ముస్లిం మైనారిటీలు అంటే నీకు అంత చులకనా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. వైసీపీ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంలో మేయర్ గా,మార్కెట్ యార్డ్ చైర్మన్ గా,వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులుగా,ఉర్దూ అకాడమీ చైర్మన్ గా, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, 10మంది మైనార్టీలకు కార్పొరేటర్ గా అవకాశం కల్పించారని 18 నెలలలో ఒక్క పదవి అయినా మైనార్టీలకు ఇప్పించావా అని ప్రశ్నించారు.అదే విధంగా నగరంలో సోషల్ మీడియా మేధావులంటూ కొందరు ఎమ్మెల్యే మెప్పుకోసం వీడియో లు పెడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్,రహంతుల్లా, వైసీపీ నాయకులు రామచంద్ర,కుళ్ళాయి స్వామి,రియాజ్ ,కోనా రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీలను వేగవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మాన్య ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి సూచనల మేరకు గురువారం న రాయదుర్గం పట్టణం లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఎమ్మార్పీఎస్ నాయకుల అత్యవసర సమావేశం జరిగింది. సమావేశం అనంతరం నాయకులు మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం లో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మాన్య ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ నూతన కమిటీలను వేగవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు సాకే. గురుమూర్తి సూచించారు. అదేవిధంగా సీనియర్ నాయకులు ఆలూరు గంగాధర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నూతన కమిటీలు వేసి గ్రామంలో ఉన్న సమస్యలను కమిటీల ద్వారానే పరిష్కారమవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆలూరు గంగాధర. అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి గోవిందప్ప. రాయదుర్గం తాలూకా అధ్యక్షులు ఎం.వన్నూరు స్వామి. రాయదుర్గం తాలూకా ఉపాధ్యక్షులు బొమ్మనహాల్ సురేష్. గుమ్మగట్ట మండల అధ్యక్షులు జై.సురేష్. గొల్లపల్లి మహేష్. సంచర జాతి నాయకులు గంగారాం. నాగయ్య. కళ్యాణదుర్గం తాలూకా కంబదూర్ మండల అధ్యక్షులు గంపల రామాంజనేయులు. శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి. తిప్పేస్వామి రాయదుర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి పల్లె



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల బత్తెనపల్లి గ్రామంలో జరిగిన ఫుడ్ పాయిజన్ కారణంగా అనారోగ్యానికి గురైన వారిని మాజీ మంత్రి పల్లె పరామర్శించారు. అలాగే గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు గురించి సంబంధిత అధికారులతో చర్చించి సమస్య రాకుండా చూడాలన్నారు. అలాగే మల్లెలవాండ్లపల్లి గ్రామంలో టిడిపి నాయకుడు నరసింహా రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించారు. అనంతరం డబురువారిపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులతో కలిసి ఆయన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలిచిందని అందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎంకిసాన్ ద్వారా రూ. 7వేలు ప్రభుత్వం రైతులకు అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, తెలుగు దేశం నాయకులు అంజనప్ప, గంగిరెడ్డి, మురళి, డాక్టర్ జాకీర్, జయ, వైద్యాధికా రులు, భాను ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి ఇలియాస్ అహ్మద్,కమల్ రోహిత్, వైద్య సిబ్బంది, తో పాటు తెలుగుదేశం నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రూ. 10 కోట్ల 30 లక్షల ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



**అగళి మేజర్ న్యూస్:**2024 ఏప్రిల్ ఒకటి నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన ఉపాధిహామీ మరియు పంచాయతీరాజ్ లో జరిగిన పనులకు సుమారు 10 కోట్ల 30 లక్షల రూపాయల ఖర్చు చేసిన పనులపై నేటి నుంచి సోషల్ ఆడిట్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ఇందులో భాగంగా ఇనగలూరు, రామనపల్లి హళ్లికేర గ్రామపంచాయతీలలో శుక్రవారం నుంచి డిఆర్పీలు రాజేష్, హనుమంతరాయప్ప, మురళి ఉపాధి హామీ పనులు పంచాయతీరాజ్ పనులను సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.



## ఇంటింటా రైతన్న మీకోసం కార్యక్రమం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చేకూర్చిన సంక్షేమ పథకాల లబ్ధి, ఇతర కార్యక్రమాలు గడప గడపకు వివరించాలన్న కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని మెయిన్ బజార్, ఎస్సీ కాలనీ తదితర కాలనీ లలో మండల వ్యవసాయ విస్తరణాధికారి వెంకటరంగచారి, ఎంపీఈఓ రాధమ్మ, పశు వైద్య సిబ్బంది, నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రి సభ్యులు బట్టి నాగభూషణ నాయుడు పలువురు నాయకులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ శాఖల సంక్షేమ పథకాలు లబ్ది పొందాలంటే రైతన్న మీకోసం సర్వే చేయించు కుంటే అవకాశం ఉంటుందని తెలిపారు. సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలంటే ఈ సర్వే కార్యక్రమంలో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పంచాయితీ బోరు సొంత అవసరాలకు వినియోగించుకుంటున్న అంగన్వాడి కార్యకర్త



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని ద్వార ణాల గ్రామం నందు కాలనీలో పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన బోరును కాలనీ వాసులకు ఇబ్బం దులకు గురిచేస్తూ.. అంగన్వాడి కార్యకర్త సొంత అవసరాలకు నేరుగా పైపులైను వేసుకొని యథేచ్ఛగా వాడుకుంటుంది. సదరు అంగన్వాడి కార్యకర్త అచ్చమ్మ, రామ్మోహన్ రెడ్డిలు నీటిని ఇతరులకు అందకుండా దౌర్జన్యం చేస్తున్న సంఘటన ద్వారణాల గ్రామంలో జరుగుతోంది. స్థానిక ప్రజలు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్త అచ్చమ్మ, ఆమె భర్త రామ్మోహన్ రెడ్డి లు పంచాయితీ బోరు నుండి పైప్ లైన్ వేసుకొని, అక్కడే నివాసం ఉంటున్న టువంటి దాదాపు 50 బిసి,ఎస్సి కులాలకు చెందిన పేద ప్రజలు ఉన్నారు వారికి నీరు కావాలంటే, మోటర్ దగ్గరకు వచ్చి నీరు తీసుకొని వెళ్తుంటే అందుకు భిన్నంగా అచ్చమ్మ వాళ్ళు యథేచ్ఛగా బోరు నుండి నేరుగా ఇంటి వద్దకే పైపులైన్ వేసుకొని,వారు నీరు నింపుకున్న తరువాతే ఇతరులు నీరు వినియోగించుకోవాలని లేదంటే దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ స్థానిక బలహీన వర్గాలకు చెందిన ప్రజలను బెదిరిస్తున్నారు. మండలస్థాయి, గ్రామస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఉపయోగం లేదని స్థానిక ప్రజలు వాపోతు న్నారు.ఇప్పటికైనా పంచాయితీ బోరుని అక్రమంగా సొంత అవసరాలకు వినియోగించుకొంటున్న పైపులైన్ తీసివేసి, ఓపెన్ కుళాయిలు ఏర్పాటుచేసి, దాదాపు 50 కుటుంబాల పేద ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని స్థానిక ప్రజలు కోరారు.

## వింత ఘటన.. వేప చెట్టు నుంచి కారుతున్న ద్రావకం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరాలపల్లిలో రైతు విజయకుమార్, వెంకటరమణ పొలాల వద్ద ఉన్న ఓ వేప చెట్టుకు తెల్లటి ద్రావకం (పాలు) కారుతున్న విషయం వెలుగు చూసింది. వేప చెట్టుకు తెల్లటి పాలు గా ద్రావకం కారుతున్న సంఘటన జనాలకు తెలియడంతో తండోప తండాలుగా వచ్చి చూసి వేప చెట్టుకు పూజలు చేస్తున్నారు. బ్రహ్మం గారు కాలజ్ఞానం లో చెప్పినట్టు వేప చెట్టు నుంచి పాలు కారుతు న్నాయని.. ఇలా తమ ఊరిలో జరగడం చాలా సంతోషకరంగా ఉందని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాలు చుక్కలు చుక్కలుగా పడుతుండడంతో గ్రామస్తులు వాటిని తాగి తియ్యగా ఉన్నాయంటూ తెలిపారు. గ్రామాల ప్రజలు వేప చెట్టును చూడడానికి వెళ్లి వచ్చి వేపచెట్టు దేవతగా భావించి పూజలు చేస్తున్నారు. సుబ్రహ్మణ్యం షష్టి అనంతరం వేప చెట్టుకు పాలు కారడం శుభసూచకమని గ్రామస్తులు సోమ శేఖర్, పలువురు మహిళలు చెబుతున్నారు. ఆ చెట్టుకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టి%ొ% పూజలు చేసి కొబ్బరి కాయలు కొడుతున్నారు.

# గ్రామాలలో కొవ్వొత్తులతో ర్యాలీలు



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** బాల్య వివాహ రహిత భారతదేశం నిర్మించడంలో సమత స్వచ్ఛంద సంస్థ పాలు పంచుకుంటుందని సమత స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి, జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. గురువారం జస్ట్ రైట్స్ సంస్థ సహ కారంతో సమత స్వచ్ఛంద సంస్థ వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వ యంతో సత్యసాయి జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గ్రామా లలో కొవ్వొత్తులతో ర్యాలీలు నిర్వహించి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు కూడా చేయించారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం నవంబర్ నెలలో బాల్య వివాహరహిత భారతదేశం అనే కార్యక్రమాన్ని ప్రారం భించారు. 2030 సంవత్సరానికల్లా బాల్యవివాహాలు లేని భారతదేశం రూపొందించాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆ లక్ష్యాన్ని చేరుకోవడం లో భాగంగా బాల్య వివాహాల నివారణకై సమత స్వచ్ఛంద సంస్థ గత సంవత్సరం నుండి బాల్య వివాహాల నివారణకై వివిధ స్థాయిలలో వివిధ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇప్పుడు బాల్య వివాహాల నివారణకై నూరు రోజుల ప్రత్యేక కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా బాల్య వివాహాలతో సంబం ధం ఉన్న మత గురువులు, పురోహితులు, చర్చి ఫాదర్లు, మౌలానాలు, పెళ్లిళ్లకు కేటరింగ్ చేసే వారికి, టైలర్ లకు, బ్యాండ్బాజా వాయించే వాళ్లకు, ఫంక్షన్ హాల్ మేనేజ్మెంట్లకు, ఫోటోగ్రాఫర్లకు,వీడియోగ్రాఫర్లకు, పాఠశాలలలో, కళాశాలలలో, గ్రామాలలోని ప్రజలకు, వివిధ ప్రభు త్వ శాఖల అధికారులకు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి అందులోని శిక్షల గురించి అవగాహన కల్పించి, అందరితో కూడా ప్రతిజ్ఞలు చేయించడం జరుగుతున్నదన్నారు. బాల్య వివాహాలు పేరుతో బాలికలు అత్యాచారాలు, లైంగిక దాడికి గురి అవుతారు. అభివృద్ధి కుంటుపడి బాలికల భవిష్యత్తు నాశనమవుతుందని తెలిపారు. దేశ ప్రగతిలో వారి భాగస్వామ్యం గణ నీయంగా తగ్గిపోతుందని తెలిపారు. ఈ నూరు రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో, గ్రామ ప్రజలతో కొవ్వొత్తులు వెలిగించి,ర్యాలీలు నిర్వహించి బాలవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించడం జరిగిందన్నారు.

## అర్హులైన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

**పెనుకొండ, మేజర్ న్యూస్:** అర్హులైన వారికి ఇల్లు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని.. కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలనే కరపత్రాన్ని గురువారం పట్టణంలోని గాంధీ సర్కిల్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రే డ్ హరి మాట్లాడుతూ పెనుకొండ పట్టణంలో సొంత ఇంటి కోసం ఇల్లు లేని వారు గత మూడు సంవత్సరాలుగా అనేక రూపా లలో ఉద్యమాలు చేశారన్నారు. సర్వే నెంబర్ 688-3 లో వేసుకున్న గుడిసెలను దౌర్జన్యంగా తొలగిం చారు, అరెస్టులు చేసి నాయకులపై కేసులు బనాయించారన్నారు. మహిళలు ముసలి అని చూడకుండా కర్కశంగా వ్యవహరిం చినట్లు ఆరోపించారు. అయినను ఈ పాలకులకు కనువిప్పు కలగలేదు ఎంత మొరపెట్టుకున్నా వారి రోదన అరుణరోధన అయింది. అర్జీ పెట్టు కున్న 90 రోజులలో ఇంటి స్థలం ఇస్తామన్న వారు లేరన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి న ప్రస్తుత కుటుంబ ప్రభుత్వం నిమ్మకు నీరేతినట్టు ఏమీ మాట్లాడడం లేదు. అధికారులు మారారు, పాలకులు మారారు, కానీ ఇల్లు లేని వారి సొంత ఇంటి కల నెరవేరలేదు! వారి



తలరాత మారలేదు! ప్రభుత్వం ఇల్లు ఇవ్వ దు.. గుడిసెలు వేసుకుంటే ఓర్వరు. కోర్టు ఉత్వరులు అమలు చేయరని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడు రెండు సెంట్లు జాగా అడిగితే ఆటం కాలు, అరెస్టులు, ఎన్నాళ్ళు ఇలా? మరి ఇంకెన్నాళ్లు కుటుంబం హామీల తో కాలం గడపాలి. ప్రజలందరూ ఐక్యమై సొంత ఇంటి కల నెరవేరే వరకు పోరాడితే తప్ప ఇంటి సమస్య పరిష్కారం కాదు అని పేదవాడి సొంత ఇంటి కోసం ఈ నెల 29 తేదీన పెనుగొండ ఆర్డిఓ కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ చేపట్టిన ధర్నాలు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బాబావలి, వెంకట్ రాముడు, తిప్పన్నా, అంజన్నప్ప, తిప్పన్నా, జబ్బార్, వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు బావమ్మ, మాబున్నీసా, సావిత్రమ్మ ,లక్ష్మీదేవి, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం: గంగాధర రెడ్డి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దేశానికి వెన్నెముకైనా రైతన్న ఆర్థిక పురోభివృద్ధి, సమగ్ర అభి వృద్ధి, గ్రామీణ రైతాంగ ఆర్థిక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని గురువారం మండల పరిధిలోని ఈదలపల్లి లో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్ రెడ్డి తెలిపారు. నానాటికి తరలిపోతున్న వ్యవసాయ సాగు విస్తరించడానికి, వ్యవసాయాన్ని పరిశ్రమగా తీర్చిదిద్దడానికి, గిట్టుబాటు ధర కల్పించడానికి, ఆధునిక సాంకేతిక విధానం, ఆధునిక పరికరాలు, గిట్టుబాటు ధర కల్పించడానికి మార్కెట్ సౌకర్యం, ప్రజల అభిరుచుల మేరకు నూతన వంగడాలు సాగు చేయడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని, రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పించడానికి సబ్సిడీ ధరలపై ఎరువులు, క్రిమిసంహారక మందులు, నాణ్యమైన విత్తనాలు అందివ్వడం



జరుగుతుందన్నారు. రైతాంగ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రైతుల సమస్యల పరిష్కారం, సూచనలు సలహాలు అందివ్వడానికి రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లింగారెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది మనోజ్ ప్రభాకర్, పలువురు రైతులు పాల్గొన్నారు.



## తలుపులలో కొవ్వొత్తులతో నిరసన

**తలుపుల, మేజర్ న్యూస్ :** అభం, శుభం తెలియని పసి బాలుడిని హత్య చేసిన ప్రసాద్ ను పోలీసులు తక్షణమే బహిరం గంగా ఎన్కౌంటర్ చేయాలని మండల కేంద్రంలో గురువారం రాత్రి భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ, అనుబంధ సంఘాల కొవ్వొత్తుల నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య మాట్లాడుతూ అభం శుభం తెలియని ఆ పసికందును హత్య చేయడం దారుణమన్నారు. ఏమైనా భేద అభిప్రాయాలు ఉంటే ఆ కుటుంబం పెద్దలతో కలిసి చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఇలా హత్యలు చేయడం అటవీక చర్యగా వారు పేర్కొన్నారు. హంతకుని అరెస్టు చేసి జైల్లో పెట్టిన మళ్లీ కొద్ది రోజులకే బయటకు వచ్చి తన నేర సంస్కృతిని మాను కుంటారని భరోసా లేదన్నారు. ప్రభుత్వం ఇలాంటి వారిని ఎన్కౌంటర్ చేస్తే ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు ఎవరు పాల్పడరని నేరస్థులకు ఇదొక గుణపాఠంగా మారాలన్నారు. ఎలాంటి నేరస్థులైన ఇలాంటి చర్యలకు పాల్పడ కుండా ఉండాలంటే ఎన్కౌంటర్ రే సరైన సమాధానమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు హుస్సాన్, సిద్దయ్య , ప్రజా సంఘం నాయకులు ఎద్దుల రాముడు , రవి, రాజశేఖర్, పవన్, అమర్నాథ్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, బాబావలి, డ్రైవర్ అసోసియేషన్, భవన కార్మికులు తదితరులు ఉన్నారు.

## మండలం కేంద్రం లో మందలపల్లి తండా ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమం



**గుడిబండ మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని మందలపల్లి తండాలో గురువారం గుడిబండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పిఓ శివ శంకర్ ఆధ్వర్యంలో విద్య యొక్క ప్రాముఖ్యత, సాంఘిక కార్యకలాపాలు వ్యాధులు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ పురావీధుల ఉండే, కంప చెట్లను తొలగించి ఈ కార్యక్రమంలో గుడిబండ సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప అధ్యాపకులు రాందాస్ నాయక్,ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంతేబిదనూరులో రైతన్నా మీకోసం కార్యక్రమం



**హిందూపురం మేజర్ న్యూస్ :-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా గురువారం రూరల్ మండలం సంతేబిదనూరు రైతు సేవాకేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి ఆర్. సురేంద్రనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా పట్టు పరిశ్రమ అధికారిని శోభారాణి పాల్గొని కార్యక్రమం అవశ్యకత, పంచ సూత్రాలు ఉపయోగాలు రైతులకు వివరించడం జరిగింది.తదనంతరం ఇంటింటికి వెళ్ళి హిందూపురం సహాయ వ్యవసాయ సంచాలకులు క్రిష్ణయ్య , డిమాండ్ ఆధారిత పంటల , సేంద్రీయ వ్యవసాయం, నీటి భద్రత , యాంత్రీకరణ%శీ% గురించి తెలియచేశారు. అదేవిధంగా హిందూపురం పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు రాజు మాట్లాడుతూ మల్బరీ పంటల సాగు విధానాలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టుపరిశ్రమ అధికారి ఆదిశేషు, వ్యవసాయ విస్తరణ అధికారి పుష్పలత రైతు సేవా కేంద్రం సిబ్బంది చంద్ర శేఖర్ ,రైతు సోదరులు శ్రీరాములు ,అంజినప్ప మొదలగు వారు పాల్గొన్నారు.

## బూత్ ల సమీక్ష సమావేశం



**హిందూపురం మేజర్ న్యూస్:** – స్థానిక ఎమ్మెల్యే పద్మభూషణ్, నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణం పరిశీలకులు గా ఆంధ్రప్రదేశ్ కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ గురువారం పట్టణానికి విచ్చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని బూత్ నంబర్లు 55,56,59,60 లకు సంబంధించిన బూత్ ల గురించి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జి అమర్నాథ్, ముక్తార్ అహమద్,ఫక్రుద్దీన్, షైక్ అస్లాం,నాగరాజు, అబుబకర్, ఖాజా, బిలాల్ అమీన్, మహబూబ్ బాషా, బిలాల్, అమీన్,దాదాపీర్, యూనిట్ ఇంచార్జి లు, బూత్ ఇంచార్జి లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన మరియు అన్నదాన సుఖీభవలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ..





**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల ఆమిదాల గొంది పంచాయితీ,డి,రామగిరి గ్రామంలో గురువారం రోజు మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,మరియు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి,ఉమాదేవి,లు హాజరై ప్రతిష్టాపన మరియు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తదనంతరం ఆమిదాల గొంది గ్రామంలో పీఎం,కిసాన్,మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో వీరితోపాటు మండల అధ్యక్షులు,కల్లుమరి,నాగరాజు, ఎమ్మెల్యే,పి,ఏ,రవి,మడకశిర క్లస్టర్ కన్వీనర్, బెగర్లపల్లి రవి,తెదేపా నాయకులు భాస్కర్ రెడ్డి,మోహన్,చంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మామోగ్రఫీ ఎనీ టైం మూతే




**సుదూర ప్రాంతం నుంచి వస్తే ప్రభుత్వం ఉచిత బస్సే కదా.... అంటూ సలహాలు**

**పర్యవేక్షించని అధికారులు**

**అవస్థలు పడుతున్న రోగులు**

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 27**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మామోగ్రఫి అనే విభాగం ఎప్పుడు మూత వేసి ఉంటుంది. నెలకు పదుల సంఖ్యలో వచ్చిన రోగులకు ఎప్పటికప్పుడు సేవలు అందించకుండా ఇక్కడి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తాము ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయింది. దీనికి తోడు ఇక్కడ పనిచేస్తున్న వారు కనీసం విధులకు కూడా హాజరవ్వకుండా ఎటో వెళ్లిపోతున్నారని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు తమ పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేయడంతో కనీసం ఆ విభాగం ఉందో లేదో కూడా తెలియలేని అధికారులు ప్రస్తుతం యంత్రాంగంలో కీలకంగా ఉన్నారని దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం ప్రశ్నార్థకంగా మారింది.




ఇటీవల రాయదుర్గం నుంచి మామోగ్రఫి కోసం వచ్చిన ఓ మహిళకు ఇక్కడి సిబ్బంది ఉచిత సలహాను అందించారు. ఇప్పుడు చేసేకి కుదరదు అని మళ్లీ రావాల్సిందే అంటూ ఆమెకు చావు కబురు చల్లగా చెప్పారు. ఆమె తాను రాయదుర్గం నుంచి వచ్చానని చెబితే ప్రభుత్వం ఉచిత బస్సు పెట్టింది ఎన్నిసార్లైనా రావచ్చు పోవచ్చు అంటూ ఆమెను ఎద్దేవా చేశారు. ఇక్కడ ఏసీ గదులలో నిద్రిస్తున్న అధికారులకు దీని విషయం ఏమాత్రం తెలియదు. కనీసం ఆ విభాగానికి సంబంధించిన ఉద్యోగులు వస్తున్నారా పోతున్నారా తాము లక్షలకు లక్షలు జీతాలు తీసుకొని కార్లలో తిరిగి తమ బాధ్యతను ఏమాత్రం నిర్వర్తించమని నిసిగ్గుగా వారు ఒప్పుకుంటున్నారు. ఇంతకంటే దౌర్భాగ్యంగా కనీసం ఆసుపత్రికి సదరు అధికారే లేరు అనే గొప్పతనంగా నైనా ఉండాల్సింది అంటూ అక్కడి వారు కోరుతున్నారు. విధులకు హాజరైన కేవలం క్లాస్ క్యాబిన్లో సేద తీరుతున్నారు . రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి. సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్న అధికారులలో మాత్రం ఏమాత్రం చొరవ కనిపించడం లేదు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న: మాజీ ఎమ్మెల్సీ



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 27:** మండల పరిధిలోని తండేపల్లి గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ నేతృతంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఉలువల పంపిణీ చేశారు. రైతులకు మాజీ ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఉలవలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల ఆదుకొని ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కూటమి ప్రభుత్వమేనన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమ్మతో అమలుపై అధికారులను ఆరా తీశారు. అదేవిధంగా తమదేపల్లి కార్యదర్శి యోగేందర్ ని అడిగి పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకున్నారు. ఆ సమస్యల పరిష్కారానికి ప్రతిపాదన పంపాలని మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి సూచించారు. రాబోయే వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శిలదనని యోగేంధర్కు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారి మంజునాథ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్, ఎంపీటీసీలు లింగరాజు, ఓంకార్ స్వామి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, దేవగానపల్లి మంజునాథ్, స్టూడియో హనుమంతరాయ, ఎంపీటీసీ లింగరాజు, చిట్టినడుకు మహాలింగప్ప, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది ఆర్ ఎస్ కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మకం ఉద్యమం

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున




**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికై నూరు సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమమని, డిసెంబర్ 10వ తేదీన అనంతపురంలో జరుగు శత వసంతాల వేడుకల సందర్భంగా పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం రోడ్డులోని సిపిఐ ఆఫీసులో సీనియర్ నాయకులు బి. కే గోపాల్ అధ్యక్షతన పార్టీ కార్యదర్శులు సహాయ కార్యదర్శిలు ప్రజాసంఘాల నాయకుల సమావేశం లో నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 10న అనంతపురంలోని లలిత కళాపరిషత్తులో జరుగు సిపిఐ ఆవిర్భావ 100 సంవత్సరాల వేడుకలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్ తదితరులు యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన సభలో పాల్గొంటారు అన్నారు. సిపిఐ 100 సంవత్సరాలలో అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సిపిఐ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచిందని, ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం, ఉద్యమిస్తూనే మత ఉన్మధ విధానాలను ఎండగట్టింది అన్నారు. జిల్లాలో లక్షలాది ఎకరాల శివ యజమా భూమి పేదలకు పంచింది అన్నారు. భూస్వాములకు ఎదురొడ్డి పేద ప్రజలకు భూమిని పంచిన ఘనత సిపిఐది ఉన్నారు. సాగునీరు తాగునీరు కోసం సాగునీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, కృష్ణ జలాలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా, వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. నివేశన స్థలాలు పక్క ఇళ్ల కోసం అనేక ఉద్యమాలు నిర్మించడమే గాక వేలాది మందికి గుడిసెలు వేయించి ఆశ్రయం కల్పించింది అన్నారు. ఎంతో పోరాట ఘన చరిత్ర కలిగిన సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు డిసెంబర్ 10న అనంతపురంలో జరుగుతాయని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్ సెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు కుందుర్పి మండల సహాయ కార్యదర్శులు రామదాసు. ఈరన్న కళ్యాణదుర్గం మండల సహాయ కార్యదర్శులు వెంకటేశులు శ్రీనివాసులు నాయక్ కంబదూరు మండల సహాయ కార్యదర్శి చిక్కన్న రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణం వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు బిసలప్ప మహిళా సమాఖ్య తాలూకా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి, కవిత పట్టణ సహాయ కార్యదర్శులు బుడెన్, సల్లవుద్దిన్ బ్రహ్మసముద్రం మండల సహాయ కార్యదర్శి రాంబాబు. నాయకులు నాగరాజు ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ..

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే

### ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ లక్ష్యం



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జూమ్ మీటింగ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్. గిరిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి హాజరై మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2009 కి పూర్వం నియామకం పొందిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష పూర్తిగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. పిఆర్సీ కమిటీ నియమించాలి, మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని తెలిపారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్. గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాల మోడల్ ప్రైమరీ స్కూల్ ఉమ్మడిగా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్ కి ప్రత్యేక యూ డైస్ కోడ్ కేటాయించాలని కోరారు. ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, పి ఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, డి ఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా సింహాద్రి, రాష్ట్ర కోశాధికారి సుబ్రహ్మణ్యం,రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, మల్లయ్య ఆదినారాయణ స్వామి రాష్ట్ర కార్యదర్శులు అల్తాఫ్ ఉస్సేన్, డాక్టర్ వెంకట్ రెడ్డి, కిషోర్ కుమార్, హనుమంతు రావు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు కె. వీరాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి త్యాగరాజు నాయక్,జిల్లా కోశాధికారి లక్ష్మణ్ రావు, జిల్లా నాయకులు త్రినాథ్ రావు, రియాజ్ అహ్మద్ , చక్రీధర్ తదితరులు పాల్గొని సుదీర్ఘంగా చర్చించారు.ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిచో మాతో కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని రాష్ట్ర కమిటీ తీర్మానించింది.

## మోరుబాగల్ గ్రామ దేవత కరియమ్మ దేవి దర్శించుకున్న : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు



**గుడిబండమేజర్ న్యూస్:-** గుడిబండ మండలం మోరుబాగల్ గ్రామం లో గ్రామ దేవత అయిన శ్రీ కరియమ్మ దేవి నూతన దేవాలయ ఆలయం ప్రారంభోత్సవం లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు లక్ష్మీనరసప్ప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ , క్లస్టర్ ఇంచార్జిలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉప్పర, సగర డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మణిప్రియ



**పెనుకొండ మేజర్ న్యూస్:** విజయవాడ నగరంలోని గొల్లపూడి బీసీ భవన్ లో ఉప్పర, సగర డెవలప్మెంట్ కార్పొరేషన్ పాలక మండలి ప్రమాణ స్వీకారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గారు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మరియు ఉప్పర, సగర కార్పొరేషన్ చైర్మెన్ వెంకటరమణ సమక్షంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ఉప్పర, సగర డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మణిప్రియ దళవటం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన మా జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, హిందూపురం శాసనసభ్యుడు శ్రీ నందమూరి బాలకృష్ణ ,ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆహుడా చైర్మెన్ టీసీ వరుణ్ హిందూపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై లైంగిక దాడుల నిరోధం

# ప్రారంభ బాల్య అభివృద్ధి పై మండల స్థాయి శిక్షణ



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.ఈ.బి. దేవి ఆధ్వర్యంలో, బాలల ఆరోగ్య సేవలు అసంక్రమిత వ్యాధుల కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జి. నారాయణస్వామి పర్యవేక్షణలో కళ్యాణదుర్గంలోని ఇందిరమ్మ కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలపై లైంగిక దాడుల నిరోధం మరియు ప్రారంభ బాల్య అభివృద్ధి పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణను జిల్లా త్వరిత చికిత్స కేంద్రానికి చెందిన పిల్లల మనోవైద్య నిపుణులు, జాతీయ మానసిక ఆరోగ్య సంస్థలో ప్రత్యేక శిక్షణ పొందిన ప్రధాన ట్రైనర్ సుందరరావు సిరిగిరి ఎంతో సులభంగా, స్పష్టంగా పిపిటీ ద్వారా వీడియోస్ ను చూపిస్తూ కళ్ళకు కట్టినట్టుగా అందించారు.

### శిక్షణలో చర్చించిన అంశాల అజెండా:

1. పిల్లలపై లైంగిక దాడి (సి.ఎస్.ఏ) గురించి అవగాహన
%-% నిర్వచనం, అపోహలు, రకాలు, స్థానిక ఘటనల ఉదాహరణలు
2. చట్టపరమైన వ్యవస్థ
%-% పోక్సో చట్టం, జె.జె. చట్టం, తప్పనిసరి ఫిర్యాదు చేయడం
3. బాల్య ట్రామా (మానసిక గాయం) అనుభవం మరియు దాని ప్రభావం
4. గ్రూమింగ్ (మోసపూరితంగా పిల్లలను ఆకర్షించడం)
%-% ఆన్‌లైన్ గ్రూమింగ్, ఆఫ్‌లైన్ గ్రూమింగ్
5. పిల్లలు లైంగిక దాడి విషయాన్ని చెప్పే విధానం
మరియు ఆ సమయంలో కనిపించే సంకేతాలు దశలు
6. పిల్లలపై లైంగిక దాడి జరిగిన సందర్భం అనుభవం గుర్తించడం పిల్లల అంతరంగ స్వరాన్ని వినడం, వారి అనుభూతిని అర్థం చేసుకోవడం
7. విభాగాల భూమికలు ఫిర్యాదు పంపించే విధానం
%-% మహిళా బాలల సంక్షేమ (ఐ.సి.డి.ఎస్), విద్యాశాఖ, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల బాధ్యతలు
8. చర్యా ప్రణాళిక
%-% విభాగాల వారీగా తీసుకోవలసిన నిర్ణయాలు, సమన్వయ ప్రణాళిక రూపొందించడం.

ప్రారంభ బాల్య అభివృద్ధి ఈ సి డి శిక్షణ:-
జననం నుండి ఆరు సంవత్సరాల వరకూ అభివృద్ధి దశలు
మెదడు అభివృద్ధి ప్రాముఖ్యత
శారీరక, మానసిక, భాషా, సామాజిక అభివృద్ధి సూచికలు
ఆలస్యాలను గుర్తించడం
ప్రారంభ జోక్య సేవల అవసరం
జిల్లా జోక్య కేంద్రం అందించే సేవలు

### కార్యక్రమం ప్రధానంగా తెలియజేసిన సందేశం:

"ప్రతి శాఖ, ప్రతి అధికారి కలిసి పనిచేస్తేనే పిల్లలపై లైంగిక దాడులను అరికట్టి, వారిని భద్రపరచి, ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలం."

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు బ్రహ్మసముద్రం, కంబదూరు, నుతిమడుగు, సెట్టూరు, కుందుర్పి, యెనుములదొడ్డి, బెలుగుప్ప, శ్రీరంగాపురం, ఎర్రగుంట యూపీహెచ్ ఒంటిమిద్దె ఇందిరమ్మ కాలనీ ప్రాంతాల అధికారులు పాల్గొన్నారు. అన్ని సంబంధిత శాఖల అధికారులు ఎంఈఓ డి బాబు సిడిపిఓ వై పద్మావతి, పోలీసు శాఖ నుండి హెడ్ కానిస్టేబుల్ మహబూబ్, మహిళా పోలీసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఐసికి చెందిన మేనేజర్ రజిత, డివిజన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేష్, ఫిజియోథెరపిస్ట్ దరిష, ఎర్లీ ఇంటర్వెంషనిస్ట్ చంద్రకళ, సోషల్ వర్కర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ చైర్మన్ పూజారి తిమ్మప్ప కు ఘనంగా సన్మానం

**-ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మల్లెల తిప్పేస్వామి ...**

**- దళిత బిడ్డకు అవకాశం ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేసిన మిత్రులు**



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** స్థానిక శ్రీ సాయిరాం ఇండియన్ కార్యాలయంలో ఏజెన్సీ నిర్వాహకులు మల్లెల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ పూజారి తిమ్మప్పకి మిత్రులతో కలిసి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఒక దళిత బిడ్డకు పుర ప్రముఖుడిగా అవకాశం కల్పించడం పైఎమ్మెల్యే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కి కృషి చేసి పార్టీ పెద్దలు నమ్మకాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పూజారి తిమ్మప్ప మాట్లాడుతూ.. "ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. నాపై నమ్మకం పెట్టి ఇంచార్జ్ చైర్మన్ గా అవకాశం ఇవ్వడం పై దళిత జాతి శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కి రుణపడి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తా అన్నారు. సన్మానించిన వారిలో రంగస్వామి ఆచారి, ఐదుకల్లు భాస్కర్,రఫిక్, కొత్తూరు ఈరన్న, రామాంజినేయులు ఉన్నారు.

## కూడేరులో రైతన్న మీకోసం ఇంటింటి కార్యక్రమం చేపట్టిన తెదేపా నాయకులు



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరులో రైతన్న మీకోసం ఇంటింటా కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు.. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రైతులకు వివిధ రకాల సంక్షేమ పథకాలు రైతులకు అందజేయడం జరుగుతున్నదని,వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో రైతులకుఅందజేయబడుతున్న పథకాలను గురించి వివరించడం జరిగింది. రైతులు వ్యవసాయ శాఖను ఉపయోగించుకొని పంట యొక్క స్థితిగతుల గురించి మార్కెట్ వివరములు బిందు సేద్యం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాటా వెంకటేశులు, జయప్రకాష్ గౌడ్, ఎద్దుల సుధాకర్, గొల్ల వెంకటేష్ యాదవ్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, అంకె బీమా, బత్తల శివ, ముట్టాల అక్కులప్ప, నిరంజన్, గండి రామాంజనేయులు, కొడిమి మలోబులు,నారాయణస్వామి రైతు సేవ కేంద్ర సిబ్బంది లక్ష్మీదేవి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో ఎరువుల దుకాణాలు, గిడ్డంగులపై రాయదుర్గం వ్యవసాయ అధికారులు పద్మజ, తాడిపత్రి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు కలిసి గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా పట్టణంలోని మన గ్రోమోర్, శ్రీ సాయి కేశవ ఫర్టిలైజర్స్, నీవు అన్నదాత ఫర్టిలైజర్స్, గురుదత్త ఎంటర్ప్రైజస్ ఎరువుల దుకాణాల నందు స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, అమ్మకాల, కొనుగోలు వివరాలు రికార్డులను తనిఖీ చేశారు. అలాగే నాణ్యత వివరాలు పరిశీలించారు. శ్రీ సాయి కేశవ ఫర్టిలైజర్ ఎరువుల దుకాణం, న్యూ అన్నదాత ఫర్టిలైజర్ దుకాణం నందు వ్యత్యాసాలు ఉన్నందున స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగిందని వ్యవసాయ అధికారి ఆంజనేయులు తెలిపారు. రైతులు నాసిరకం అనుమానస్పద ఎరువుల విక్రయాలు గమనించినట్లయితే వెంటనే తాడిపత్రి మండలం వ్యవసాయ అధికారి కార్యానికి సమాచారం అందించాలని ఆయన కోరారు.



## భక్తి శ్రద్ధలతో గణపతి పూజ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆ రేకలకుంట గ్రామం నడిబొడ్డున వెలసిన పెద్దమ్మ గుడి వద్ద భక్తి శ్రద్దలతో హోమం నిర్వహించారు. వేద పండితుల మధ్య సాగిన ఈ హోమం, కలిశ పూజ ,గణపతి పూజ నిర్వహించారు. జనవరి 12వ తారీఖున జరిగే పెద్దమ్మ దేవుని పురస్కరించుకొని నూతన ఆలయాన్ని నిర్మించారు. రంగురంగు దీపాల కాంతులతో కన్నుల పండుగగ నిర్వహించేలా గ్రామ పెద్దలు దృఢ సంకల్పంతో కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని గ్రామస్తులందరినీ భాగస్వాములుగా చేసు కార్యక్రమాలను నిర్వహించాలని ఓ ప్రణాళికను రూపకల్పన చేశారు. అందులో భాగంగా మొదటగా గణపతి పూజ నిర్వహిస్తూ హోమం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులుపెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.



## ఘనంగా సపోస్ క్రిస్మస్ వేడుకలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణం లోని సుంకులమ్మ పాలెం సర్కిల్లో సి ఎస్ ఐ చర్చ్ లో సపోస్ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించరు. ఫాస్టర్ జోషఫ్ ఆధ్వర్యంలో ప్రతేక ప్రార్ధనలు నిర్వహించరు.
ఈ వేడుకలకు పట్టణంలోని క్రైస్తవలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో బింగి ప్రభాకర్, బింగి రాజశేఖర్, బింగి రవి, బింగి ప్రవీణ్, మరియు సంఘ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...
ప్రార్ధనల అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

## 27 వ వార్డులో పర్యటించిన కౌన్సిలర్

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని 27వ వార్డు ఆసుపత్రి పాలెంలో వార్డు కౌన్సిలర్ రేష్మ పర్వీన్ తో కలసి వైస్ చైర్మన్, టిడిపి కౌన్సిలర్లు గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రజా సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్య పరిష్కారం లక్ష్యంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డు పర్యటన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ శతాబ్ధ ఉత్సవాలను విజయవంతం చేయండి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** డిసెంబర్ 10న అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పిలుపునిచ్చారు. సీపీఐ అనంతపురం నగర జనరల్ బాడీ సమావేశం గురువారం వి.కె. మెమోరియల్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, జిల్లా కార్యదర్శి పి. నారాయణ స్వామి పాల్గొన్నారు.దఈ సంధ్భంగా జగదీష్ మాట్లాడుతూ సిపిఐ ఏళ్ల ప్రయాణం ఒక అపూర్వ పోరాట గాథ. 1925లో ప్రజా సమస్యలను అజెండాగా పెట్టుకుని ఏర్పడిన సీపీఐ, కూలీలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, అట్టడుగు వర్గాల హక్కుల కోసం దేశవ్యాప్తంగా భూస్వామ్య అణచివేతకు వ్యతిరేకంగా, కార్మికుల కనీస వేతనాల కోసం, రైతుల రుణమాఫీల కోసం, మహిళల స్వేచ్ఛ%-%భద్రత కోసం, యువతకు ఉపాధి అవకాశాల కోసం సిపిఐ నడిపిన పోరాటాలు భారత రాజ్యాంగ విలువలను బలపరిచాయన్నారు. సమానత్వం, సెక్యులరిజం, ప్రజాస్వామ్య రక్షణ, ఈ విలువలను కాపాడేందుకు పార్టీ ఎన్నో దశాబ్దాలుగా రాజ్యాంగవ్యాప్త దాడులను ప్రతిఘటిస్తూ ముందడుగు వేసిందనీ, దేశ రాజకీయ పరిస్థితులపై ధ్వనించారని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగ విలువలు %-% సెక్యులరిజం, సామాజిక న్యాయం, సమానత్వం ,సవాళ్లకు లోనవుతున్నాయి అని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడే పార్టీలు, కార్మిక,రైతు ఉద్యమాలను అణచివేయడానికి ప్రభుత్వం ఏ హద్దుకైనా వెళ్తోందని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి పి. నారాయణ స్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో పాలన ప్రజల అంచనాలకు విరుద్ధంగా నడుస్తున్నదని అన్నారు. రైతుల వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్నా ఎం ఎస్ పి లేదు,11యువత ఉద్యోగాల కోసం తలుపుతట్టి అలసిపోతున్నా సి, గ్రూప్ భర్తీలలో ఆలస్యం ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. అనంతపురం జిల్లాలో పొలాలు ఎండి పోతున్నాయని, పట్టణాలలో ప్రజలు నీటి కోసం విలవిలలాడుతున్నారన్నారు.. మున్సిపాలిటీల్లో అవ్యవస్థ, రహదారులు దెబ్బ తినడం, కాల్వలు కుప్పకూలడం, హౌసింగ్ సమస్యలు ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. సిపిఐ ప్రజలతో కలిసి ప్రతి సమస్యపై ఉద్యమం కొనసాగిస్తూ, ప్రజల పక్షాన విలువైన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 10న జరగబోయే సీపీఐ శతాబ్ధ ఉత్సవాలను ఘనంగా విజయవంతం చేయడానికి ప్రతి పార్టీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య జి. సంతోష్ కుమార్ రాజేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు జిల్లా సమితి సభ్యులు అలీ పీరా, వరలక్ష్మి, చిత్రసేడు రామాంజి ఎల్లుట్ల నారాయణస్వామి, బంగారు భాష,చంద్ భాష, ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ శ్రీనివాస్, మంజునాథ్, నగర నలుమూలల నుంచి. పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## యాడికి సీఐ ఈరన్న పై వేటు

**వీఆర్ కు పంపిన ఉన్నతాధికారులు..!**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** యాడికి సీఐ ఈరన్న ను బుధవారం సాయంత్రం వీఆర్ కు పంపుతూ పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆయన యాడికిలో విధులు నిర్వహించిన 16 నెలల వ్యవధిలోనే పలు ఆరోపణలు ఎదుర్కొన్న నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అధికారిక సిమ్ కార్డ్, గన్, ఎస్సై రమణ కు అప్పగించి సీఐ ఈరన్న విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ప్రస్తుతానికి ఉన్నతాధికారులు పెద్ద వడుగూరు సీఐ రామసుబ్బయ్యకు యాడికి యు.పి.ఎస్ సీఐ బాధ్యతలు అప్పగించారు.